


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267

తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 148, పేజీలు - 08

గురువారం, నవంబర్ 6, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




ఉప్పల్ మండలం బండ్లగూడ పరిధిలో ఉన్న విలువైన ప్రభుత్వ భూమిపై భారీ కుంభకోణం బయటపడింది. సర్వే నంబర్ 36/5లోని 10 ఎకరాల భూమిని నకిలీ పత్రాలతో స్వాతంత్ర్య సమరయోధుడి పేరుతో సొంతం చేసుకోవడానికి అధికారులే కుట్ర పన్నినట్లు వెలుగులోకి వచ్చింది.



# దేశభక్తి ముసుగులో దోపిడి..



డి. భాస్కర్ రెడ్డి

- "బోగస్" స్వాతంత్ర్య యోధుడిని సృష్టించి..
- రూ. వందల కోట్ల విలువైన 10 ఎకరాల ప్రభుత్వ భూమి మాయం!
- ఉప్పల్ బండ్లగూడలో అధికారుల అండతో భూ బకాసురుడి బరితెగింపు
- రాచకొండ కనకయ్యను స్వాతంత్ర్య సమరయోధుడిగా చూపిస్తూ నకిలీ పత్రాలు
- అప్పటి కలెక్టర్, ఆర్డీఓ, తహశీల్దార్ల అండతో నకిలీ పత్రాల సృష్టి..
- జాతీయ బ్యాంకులకు సైతం కుచ్చుటోపీ - సామజిక కార్యకర్త బాబా గౌడ్.

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)

స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధులను గౌరవించాల్సిన చోట, ఆ పవిత్ర నామాన్నే అడ్డం పెట్టుకుని కొందరు అవినీతి అధికారులు, భూ బకాసురులు వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కొల్లగొట్టిన దారుణ ఉదంతం మేడ్చల్ మల్కాజిరి జిల్లాలో వెలుగుచూసింది. ఏకంగా 10 ఎకరాల ప్రభుత్వ భూమిని కాజేయడానికి, "రాచకొండ కనకయ్య" అనే ఉనికిలో లేని 'బోగస్' స్వాతంత్ర్య సమరయోధుడిని సృష్టించి, రికార్డులను తారుమారు చేసిన ఈ వ్యవహారం అవినీతికి, వ్యవస్థీకృత నేరానికి పరాకాష్టగా నిలుస్తోందని సామజిక కార్యకర్త బాబా గౌడ్ ఆరోపించారు.

**కుంభకోణం జరిగిందిలా..**

ఉప్పల్ మండలం, బండ్లగూడ పరిధిలోని సర్వే నంబర్ 36/5 లో గల 10 ఎకరాల అత్యంత విలువైన ప్రభుత్వ భూమిపై కబ్జాదారుల కన్నుపడింది. ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న దేప భాస్కర్ రెడ్డి , అప్పటి ఉప్పల్ తహశీల్దార్ రమేష్ కుమార్ , అప్పటి కీసర ఆర్డీఓ లచ్చిరెడ్డి, అప్పటి జిల్లా కలెక్టర్ ఎం.వి. రెడ్డి కుమ్మక్కయ్యారని, వీరంతా కలిసి "రాచకొండ కనకయ్య" అనే వ్యక్తిని స్వాతంత్ర్య సమరయోధుడిగా చిత్రీకరిస్తూ నకిలీ పత్రాలను సృష్టించారని, ఆ బోగస్ వ్యక్తికి ప్రభుత్వం ఈ 10 ఎకరాల భూమిని కేటాయించినట్లు రెవెన్యూ రికార్డులను తారుమారు చేశారని, కేవలం రికార్డులు మార్చడమే కాదు, ఆ భూమిలో నిర్మాణాలు చేపట్టేందుకు సదరు అధికారులే ఎన్ఓసి కూడా జారీ చేయడం ఈ కుంభకోణం తీవ్రతకు అద్దం పడుతోందని బాబా గౌడ్ ఆరోపించారు.

**అమాయక ప్రజలు, బ్యాంకుల మెడకు ఉచ్చు**

ఈ అక్రమ ఎన్ఓసి అండతో, దేప భాస్కర్ రెడ్డి, అతని బృందం సదరు ప్రభుత్వ భూమిలో బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టి, ఏ పాపం తెలియని అమాయక ప్రజలకు ఫ్లాట్లను అంటగడుతున్నారు. అంతేకాకుండా, ఈ కుంభకోణం మరో తీవ్రమైన ఆర్థిక నేరానికి దారితీసింది. స్వాతంత్ర్య సమరయోధుడికి కేటాయించినట్లు సృష్టించిన ఈ బోగస్ పత్రాలను అడ్డం పెట్టుకుని, నిందితులు ఏకంగా జాతీయ బ్యాంకుల నుండి కోట్ల రూపాయల రుణాలను పొందారని బాబా గౌడ్ ఆరోపించారు.



ఎం.వి రెడ్డి



వి. లచ్చిరెడ్డి

ఇన్ని కఠినమైన జాతీయ స్థాయి నిబంధనలు ఉండగా, కనీస ఆధారాలు లేకుండా, కేంద్ర హోం శాఖ ప్రమేయమే లేకుండా, కేవలం స్థానిక తహశీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ కలిసి ఒక వ్యక్తిని 'స్వాతంత్ర్య యోధుడిగా' సృష్టించి, 10 ఎకరాల ప్రభుత్వ భూమిని కట్టబెట్టడం అంటే.. ఇది సాధారణ అవినీతి కాదు, ఇది దేశభక్తి పేరుతో జరిగిన వ్యవస్థీకృత నేరం.

**కొంపముంచే ప్రమాదం.. ప్రాణ నష్టం జరిగితే?**

ఇక్కడే అసలు ప్రమాదం పొంచి ఉంది. ఇది పక్కా ప్రభుత్వ భూమి అని తేలిన తర్వాత, భవిష్యత్తులో ప్రభుత్వం ఈ భూమిని, అక్రమ కట్టడాలను స్వాధీనం చేసుకోవడం ఖాయం.

**తీవ్ర పరిణామాలు:**

**ప్రజల నష్టం:** ఇప్పటికే కోట్లు పోసి ఫ్లాట్లు కొనుగోలు చేసిన అమాయక ప్రజలు సర్వం కోల్పోయి రోడ్డున పడతారు.

**బ్యాంకుల నష్టం:** బోగస్ పత్రాలపై రుణాలు ఇచ్చిన జాతీయ బ్యాంకులు వందల కోట్లలో నష్టపోతాయి. ఇది ప్రజాధనాన్ని దోచుకోవడమే.

**ప్రాణ నష్టం:** తమ జీవితకాల సంపాదనను కోల్పోయిన కొనుగోలుదారులు తీవ్ర మానసిక ఆందోళనకు గురై, ఆర్థిక భారంతో ప్రాణ నష్టం (ఆత్మహత్యలు) జరిగే పెను ప్రమాదం ఉంది.

అధికారులకు తెలియదా? అసలు స్వాతంత్ర్య యోధుడంటే ఎవరు? వాస్తవానికి, ఒక వ్యక్తిని "స్వాతంత్ర్య సమరయోధుడు"గా గుర్తించాల్సింది రాష్ట్ర రెవెన్యూ అధికారులు కాదు, భారత ప్రభుత్వ హోం మంత్రిత్వ శాఖ .

**కేంద్రం గుర్తింపు:** కేంద్రం "స్వతంత్రత సైనిక్ సమ్మాన్ యోజన" కింద మాత్రమే గుర్తింపు ఇస్తుంది.

**కఠిన నిబంధనలు:** కనీసం 6 నెలల జైలు శిక్ష, లేదా 6 నెలల అజ్ఞాతం, లేదా పోలీసు కాల్పుల్లో గాయపడటం వంటి కఠిన అర్హతలు ఉండాలి.


**ధృవీకరణ:** రాష్ట్ర ప్రభుత్వ సిఫార్సు తర్వాత, కేంద్ర హోం శాఖ అన్ని రికార్డులను పరిశీలించి తుది ఆమోదం తెలుపుతుంది.

**కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు తక్షణ విజ్ఞప్తి**

ఈ దారుణమైన భూ కుంభకోణంలో అత్యంత కీలకమైన అంశం "స్వాతంత్ర్య సమరయోధుడు" అనే పవిత్రమైన పదాన్ని దుర్వినియోగం చేయడం. "రాచకొండ కనకయ్య" అనే ఈ పేరు, భారత ప్రభుత్వ హోం మంత్రిత్వ శాఖ నుండి ఎలాంటి అధికారిక గుర్తింపు లేని, కేవలం స్వయం ప్రకటిత మరియు బోగస్ పేరు అని స్పష్టమవుతోంది. స్వాతంత్ర్య సమరయోధుల గుర్తింపు మరియు గౌరవానికి ఏకైక అధికారిక సంస్థ అయిన కేంద్ర హోం శాఖకు తెలియకుండా, ఆ శాఖ జారీ చేసినట్లుగా ఎలాంటి ధృవపత్రాలు లేకుండా, స్థానిక అధికారులు వందల కోట్ల ప్రభుత్వ భూమిని కట్టబెట్టడం దేశ భద్రతకే ముప్పు కలిగించే అంశం.

కావున, భారత ప్రభుత్వ హోం మంత్రిత్వ శాఖ తక్షణమే ఈ విషయంపై దృష్టి సారించి, ఈ 'స్వయం ప్రకటిత' రాచకొండ కనకయ్య పేరుతో జరిగిన ఈ దారుణ దోపిడీపై సమగ్రంగా దర్యాప్తు జరిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ అక్రమాలకు పాల్పడిన సూత్రధారులు, భూ బకాసురులు మరియు వారికి సహకరించిన ఎంతటి ఉన్నత స్థాయి సంబంధిత అధికారులపైనైనా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి.

నిజమైన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను అపహాస్యం చేస్తూ, ప్రజా ఆస్తులను కొల్లగొట్టిన ఈ అక్రమార్కులను శిక్షించడం ద్వారా మాత్రమే వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పునరుద్ధరించబడుతుందని బాబా గౌడ్ పేర్కొన్నారు.




## ఓటర్ జాబితాలో బ్రెజిలియన్ మోడల్

**- ఈసీపై రాహుల్ విమర్శలు**

- ఓట్ల చోరీపై కొనసాగుతోన్న రాహుల్ గాంధీ ఆరోపణలు
- హర్యానాలో 25 లక్షల మంది నకిలీ ఓటర్లు ఉన్నట్టు వెల్లడి
- ఫలితాలకు ముందు సీఎం షైనీ మాట్లాడిన వీడియో ప్రదర్శన



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఓట్ల చోరీ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఓట్ల చోరీకి పాల్పడేవారిని కాపాడుతూ ప్రజాస్వామ్యాన్ని ఈసీ ఖూనీ చేస్తోందని కాంగ్రెస్ అగ్రనేత ఆరోపించారు. మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ

2లో..

## వ్యూహం మార్చిన హస్తం

**- ఎన్నికల్లో కాంగ్రెస్ ధీమా అదేనట!!**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక కాంగ్రెస్ కు ప్రతిష్టాత్మకంగా మారింది. అయితే ఇదే సమయంలో నియోజకవర్గం అభివృద్ధి జరగాలన్నా అక్కడ కాంగ్రెస్ ను గెలిపించాలన్న నినాదంతో కాంగ్రెస్ ముందుకు వెళుతుంది. ప్రజలు కూడా అనేక రకాలుగా ఆలోచిస్తారు. అధికారంలో ఉన్న పార్టీకి ఖచ్చితంగా ఎంతో కొంత అడ్వాంటేజీ ఉంటుంది. సాధారణ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉంది. మూడేళు అంటే సుదీర్ఘ సమయం. మూడేళ్ల పాటు ప్రతిపక్ష పార్టీని గెలిపించినా తమకు ఉపయోగం లేదన్న భావన ప్రజల్లో సహజంగానే ఉంటుందని కాంగ్రెస్ నేతలు కూడా గట్టిగా నమ్ముతున్నారు. మూడేళ్లలో రావాల్సిన సంక్షేమ పథకాలు, జరగాల్సిన అభివృద్ధి వంటి వాటిపైనే ప్రజలు దృష్టి పెడతారని అంచనా వేస్తున్నారు.

**సెంటిమెంట్ కంటే..**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో అనివార్యమయింది. సానుభూతి ఓట్ల కోసం

2లో..

## ఏపీలో అభివృద్ధి ఆగదు

**- బీపీసీఎల్కు అవసరమైన భూమిని కేటాయించామని వెల్లడి**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్లో అభివృద్ధి, వేగం ఇక ఎప్పుడూ ఆగదని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లా రామాయపట్నం వద్ద దేశంలోనే అతి పెద్ద భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (బీపీసీఎల్) గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నట్లు మంత్రి లోకేశ్ వెల్లడించారు. బీపీసీఎల్కు అవసరమైన భూమిని రికార్డు సమయంలో కేటాయించామని తెలిపారు. వేగంతో కూడిన సామర్థ్యమే ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకతగా 'ఎక్స్'లో పేర్కొన్నారు.

2లో..

## బీఆర్ఎస్‌ను బీజేపీకి కేసీఆర్ తాకట్టు పెట్టారు

- సీఎం రేవంత్ రెడ్డి సంచలన కామెంట్స్
- బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఒప్పందం ఉందన్న ముఖ్యమంత్రి
- జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ మైనారిటీలకు భరోసా ఇచ్చారని వెల్లడి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్, బీజేపీలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేవారు. బీఆర్ఎస్ పార్టీని బీజేపీకి మాజీ సీఎం కేసీఆర్ తాకట్టుపెట్టారని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేసీఆర్ ఒక వైపు ఉన్నారని రాహుల్ గాంధీ, తాను మరోవైపు నిలబడ్డామని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డిని బుధవారం రోజున జూబ్లీహిల్స్ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారిని సమస్యలు విని సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్

2లో..

## హైదరాబాద్ - విజయవాడ హైవే 6 లేన్లుగా విస్తరణ

**- జాతీయ రహదారి 65 విస్తరణకు కేంద్రం నోటిఫికేషన్**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్, విజయవాడ మధ్య ఉన్న జాతీయ రహదారిలో ప్రయాణించేవారికి శుభవార్త. త్వరలోనే వీరికి ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్–విజయవాడల

2లో..



## అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే కిషన్ రెడ్డికి వచ్చిన ఇబ్బందేమిటి.?

**మోదీ, కేసీఆర్ ఇద్దరూ ఒకటేనని విమర్శ**



2లో..

## రేవంత్ రెడ్డికి మేమెందుకు భయపడతాం

**- ఎలాంటి తప్పు చేయనప్పుడు ఎవరికీ భయపడేది లేదన్న కేటీఆర్**



2లో..

# రేవంత్ రెడ్డికి మేమెందుకు భయపడతాం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తాను ఎలాంటి తప్పు చేయలేదని, అలాంటప్పుడు రేవంత్ రెడ్డి లాంటి వ్యక్తికి ఎందుకు భయపడతానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డి ఉన్నది 3 ఫీట్లే అని, కానీ 30 ఫీట్లు ఉన్నట్లుగా డైలాగులు కొడతాడని విమర్శించారు. ఆయన ఏదో పేమెంట్ కోటాలో ముఖ్యమంత్రి అయ్యాడని ఆరోపించారు. రేవంత్ రెడ్డి తనను తాను అంతకంటే ఎక్కువగా ఊహించుకోవద్దని సూచించారు. తమపై పెట్టే ఉత్తి కేసులు నిలబడవని అన్నారు.

### ఎన్నికలకు ఇక్కడి నుంచే డబ్బులు వెళుతున్నాయి

కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయిలో పోటీ చేసే అన్ని ఎన్నికలకు డబ్బులు తెలంగాణ రాష్ట్రం నుంచే వెళుతున్నాయని కేటీఆర్ ఆరోపించారు. ఈ విషయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా అంగీకరించారని తెలిపారు. ఈ మేరకు ఆయన సాక్షి టీవీ ఛానల్ ముఖాముఖిలో మాట్లాడుతూ, ఇంత జరుగుతుంటే అమిత్ షా ఏం చేస్తున్నారని నిలదీశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి డబ్బులు లేవని చెబుతున్నారని విమర్శించారు. రైతు బంధు, పెన్షన్ పెంపుకు, తులం బంగారం ఇవ్వడానికి డబ్బులు లేవని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని, కానీ ఢిల్లీకి మాత్రం వేల కోట్ల రూపాయలు పంపిస్తున్నారని ఆరోపించారు. మహారాష్ట్ర, హర్యానాతో పాటు ఇప్పుడు జరుగుతున్న బీహార్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఏ విధంగా పోరాడుతుందో అందరికీ తెలుసని అన్నారు. డబ్బులు ఇక్కడి నుంచే వెళుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఏటీఎంలా మారిందని వ్యాఖ్యానించారు. తెలంగాణ నుంచి వేలాది కోట్ల రూపాయలను రాహుల్ గాంధీకి ముడుపుల రూపంలో రేవంత్ రెడ్డి పంపిస్తున్నారని, దానికి బీజేపీ సహకారం కూడా ఉందని ఆరోపించారు.

# అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే కిషన్ రెడ్డికి వచ్చిన ఇబ్బందేమిటి.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే కిషన్ రెడ్డికి వచ్చిన ఇబ్బందేమిటని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా షేక్‌పేటలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతోందని విమర్శించారు. నియోజకవర్గంలో రూ. 400 కోట్లతో అభివృద్ధి పనులను చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్ నగరంలో మూసీ రివర్ ఫ్రంట్ ఎందుకు కట్టకూడదో కిషన్ రెడ్డి చెప్పాలని నిలదీశారు. కిషన్ రెడ్డికి సవాల్ విసిరితే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తాను మొదట సెక్యులర్ భావాలు కలిగిన వ్యక్తినని అన్నారు. కొడంగల్‌లో తాను మూడుసార్లు గెలవడంలో మైనారిటీల సహకారం ఉందని వెల్లడించారు. ఇరవై నెలల కాంగ్రెస్ పాలనలో మైనారిటీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశామని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇద్దరూ ఒకటే అన్నారు. ముస్లింలను బీఆర్ఎస్ మోసం చేస్తోందని అన్నారు. సవాల్ విసిరి పారిపోవడం కేటీఆర్‌కు అలవాటేనని అన్నారు.

# హైదరాబాద్ - విజయవాడ హైవే 6 లేన్లుగా విస్తరణ

మధ్య ఉన్న 65వ జాతీయ రహదారి విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ జాతీయ రహదారిలో 40వ కిలోమీటరు నుంచి 269వ కిలోమీటరు వరకు మొత్తం 229 కిలోమీటర్ల పొడవున రహదారిని 4 లేన్ల నుంచి 6 లేన్లకు విస్తరించనున్నారు. ఈ నేషనల్ హైవే విస్తరణ పనులకు అవసరమైన భూసేకరణ కోసం కేంద్ర రహదారి, రవాణాశాఖ మంగళవారం (నవంబర్ 4న) ఒక నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ భూసేకరణ నోటిఫికేషన్ ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలోని పలు జిల్లాల్లో భూసేకరణ బాధ్యతలను పలువురు అధికారులకు అప్పగించారు. తెలంగాణ పరిధిలోని యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ మండలంలో 9 గ్రామాల్లో భూసేకరణ చేయనున్నారు. నల్గొండ జిల్లాలోని చిట్యాలలో 5 గ్రామాలు, నార్కెట్‌పల్లిలో 5 గ్రామాలు, కట్టంగూర్‌లో 4, నకిరేకల్‌లో 2 గ్రామాలు, కేతేపల్లిలో 4 గ్రామాల్లో భూసేకరణ బాధ్యతలను అక్కడి ఆర్డీఓలకు అప్పగించారు. సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట మండలంలో 4 గ్రామాలు, చివ్వెంలలో 6 గ్రామాలు, కోదాడ మండలంలో 4 గ్రామాలు, మునగాల మండలంలోని 5 గ్రామాల్లో భూసేకరణ ప్రక్రియ జరగనుంది. ఆంధ్రప్రదేశ్ పరిధిలో భూసేకరణ పనులను జాయింట్ కలెక్టర్లకు అప్పగించారు. ఎన్టీఆర్ జిల్లాలోని నందిగామ మండలంలో 4 గ్రామాలు, ఇబ్రహీంపట్నంలో 12 గ్రామాలు, జగ్గయ్యపేటలో 7 గ్రామాలు, కంచికచర్లలో 4 గ్రామాలు, పెనుగంచిప్రోలులో 3 గ్రామాలు, విజయవాడ రూరల్‌లో 1 గ్రామం, విజయవాడ వెస్ట్‌లో 2 గ్రామాలు, విజయవాడ నార్త్ పరిధిలోని 1 గ్రామంలో భూసేకరణ చేపట్టే బాధ్యతలను అక్కడి జాయింట్ కలెక్టర్లకు అప్పగించారు. నేషనల్ హైవే 65 రహదారి విస్తరణతో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ప్రయాణం మరింత సులభతరం కానుంది.

# రాజన్న ఆశీస్సులతో ఘనంగా కార్తీక దీపోత్సవం

**- లక్ష దీపాలతో రాజన్న క్షేత్రం వెలుగుల హరివిల్లు**

**- ముఖ్య అతిథులుగా జిల్లా ఎస్పీ, వేములవాడ ఏ ఎస్పీ హాజరు**



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** కార్తీక మాసం ఆఖరి పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవ మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది.దేవాదాయ ధర్మాదాయ శాఖ మార్గదర్శకాల మేరకు భీమేశ్వర ఆలయం,భీమేశ్వర సదన్ ప్రాంగణాల్లో ఒకేసారి వేలాది భక్తులు దీపాలు వెలిగించి రాజన్నకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. లక్షలాది దీపాలతో రాజన్నక్షేత్రం వెలుగుల తారక మండలంలా దర్శనమిచ్చింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే, ప్రత్యేక అతిథులుగా వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి హాజరై స్వామి వారికి దీపారాధన చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రమాదేవి,వేములవాడ ఆర్డీఓ రాధాబాయి,ఆలయ అర్చకులు, వేద పండితులు, సేవా సమితి సభ్యులు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.కార్తీక దీపోత్సవంలో పాల్గొన్న సుహాసినీలకు ఆలయ అధికారులు వాయనం, పసుపు,కుంకుమ,అక్షింతలు, గాజులు,స్వామివారి చిత్రపటాలు అందజేశారు.భక్తుల జయజయ ధ్వానాలతో, శివనామ స్మరణతో వేములవాడ పట్టణమంతా భక్తి వాతావరణం నెలకొంది.

# పౌల్ట్రీ పరిశ్రమ ఎదుట ధర్నా




నర్సాపూర్, : మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పోతుల బొగుడ గ్రామంలో సుగుణ కోళ్ల ఫుడ్స్ పరిశ్రమ ఎదుట వందలాది మంది గ్రామస్థులు ధర్నా చేపట్టారు. పౌల్ట్రీ వ్యర్థాలను గ్రామ సమీపంలో వేయడంతో తీవ్రమైన దుర్వాసన వస్తోందంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలకు వాంతులు, వీరేచనాలు అవుతున్నాయని పేర్కొన్నారు. వ్యర్థాల వల్ల చెరువులో నీరు కలుషితమవుతోందని, పంటలకు తెగుళ్లు వస్తున్నాయని వాపోయారు. కుక్కలు పెరిగిపోయి, పశువులు కూడా మృత్యువాత పడుతున్నాయన్నారు. బుధవారం పరిశ్రమకు తాళం వేసి నిరసన తెలిపారు. గతంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. దీనిపై కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఓటర్ జాబితాలో బ్రెజిలియన్ మోడల్

మాట్లాడుతూ గతేడాది జరిగిన హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఓట్ల చోరీ జరిగిందని 'హైడ్రోజన్ బాంబు' పేల్చారు. బీజేపీ నేతలు అనేక వ్యవస్థలను ఉపయోగించి 25 లక్షల ఓట్లను చోరీచేశారని ఆరోపణలు చేశారు. పోలైన మొత్తం ఓట్లలో దాదాపు 12.5 శాతం నకిలీవేనని రాహుల్ వెల్లడించారు. హర్యానా ఎన్నికల్లో బ్రెజిల్‌కు చెందిన ఓ మోడల్ పేరుతో కూడా 22 ఓట్లు ఉన్నాయని రాయబరేలీ ఎంపీ రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఆమె ఒక్క ఫొటోతో సీమా, స్వీటీ, సరస్వతి వంటి పలు పేర్లు, వయసులు, జెండర్లతో 22 ఓట్లను సృష్టించారని ధ్వజమెత్తారు. హర్యానాలో 5 లక్షలకుపైగా నకిలీ ఓటర్లు ఉన్నారని, ప్రతి 8 ఓట్లలో ఒకటి నకిలీదని ఆరోపించారు. నకిలీ ఫొటోలతో లక్షకు పైగా ఓట్లు, ఒకే ఫొటోతో 2 బూత్‌లలో 223 ఓట్లు ఉన్నాయని వివరించారు. 93 వేలకుపైగా ఓట్లు తప్పుడు అడ్రస్‌లతో ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఎన్నికల సమయంలో కొందరు కావాలనే ఓటర్లను చేర్చుతున్నారని పేర్కొన్నారు. దీంతోనే కాంగ్రెస్ గెలుస్తుందని అన్ని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేసినప్పటికీ హర్యానాలో తాము ఓడిపోయామని అన్నారు.ఎన్నికల సమయంలో ఇన్ని అక్రమాలు జరుగుతుంటే కేంద్ర ఎన్నికల సంఘం ఏం చేసిందని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. నకిలీ ఓటర్లను గుర్తించేందుకు ఎన్నికల కమిషన్ వద్ద సాఫ్ట్‌వేర్ కూడా ఉన్నప్పటికీ 5 లక్షలకు పైగా నకిలీ ఓటర్లు ఎలా వచ్చారని నిలదీశారు. ఈసీ తలచుకుంటే సెకెన్లలోనే నకిలీ ఓట్లను తొలగించేదని బీజేపీకి లబ్ది చేకూర్చేందుకునే అధికారులు చూసీచూడనట్టు వదిలేశారని ఆరోపించారు. ఉత్తర్ ప్రదేశ్‌లో ఓటు వేసిన వేలాదిమంది హర్యానాలోనూ ఓటు వేశారని అన్నారు. బీజేపీ నాయకులు అడ్రస్‌లతో వందల సంఖ్యలో నకిలీ ఓట్లు ఉన్నాయని ధ్వజమెత్తారు. బీజేపీ వాళ్లనయినంత మాత్రాన దేశంలో ఎక్కడైనా ఓటు వేస్తారా? అని కాంగ్రెస్ అగ్రనేత ప్రశ్నించారు.ఈ సందర్భంగా ఎన్నికల ఫలితాలకు ముందు బీజేపీ నేత, హర్యానా సీఎం నాయబ్ సింగ్ సైనీ మీడియా సమావేశంలో మాట్లాడిన వీడియోను ప్రదర్శించారు. 'అన్ని ఏర్పాట్లూ జరిగిపోయాయి, బీజేపీ విజయం సాధిస్తుంది' అని ఆయన చెప్పడం వీడియోలో రికార్డయ్యింది. 'ఏంటా ఏర్పాట్లు? పోలింగ్ జరిగిన రెండు రోజుల తర్వాత ప్రతి పార్టీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో విజయం సాధిస్తుందని చెప్పారు. ఈ పెద్దమనిషి చాలా ఖచ్చితంగా, నవ్వుతూ, బీజేపీ ఏర్పాట్లు చేసిందని చెబుతున్నాడు.' అని రాహుల్ గాంధీ విమర్శించారు. హర్యానా చరిత్రలోనే తొలిసారి పోస్టల్ బ్యాలెట్ ఫలితాలకు విరుద్ధంగా పోలింగ్ బూత్‌లలో ఫలితాలు వచ్చాయని అన్నారు.

# వ్యూహం మార్చిన హస్తం

బీఆర్ఎస్ మాగంటి గోపీనాథ్ భర్త మాగంటి సునీతకు టిక్కెట్ ఇచ్చింది. అయితే సెంటిమెంట్ తో తాము గెలుస్తామని భావిస్తుంది. కానీ గతంలో జరిగిన ఎన్నికలు చూస్తే ప్రజలు సెంటిమెంట్ కు పట్టం కట్టలేదని కాంగ్రెస్ నేతలు గుర్తు చేస్తున్నారు. గతంలో సిట్టింగ్ శాసనసభ్యులు మరణంతో ఉప ఎన్నికలు జరిగిన పాలేరు, దుబ్బాక, కంటోన్మెంట్ నియోజకవర్గాల్లోనూ అక్కడ సెంటిమెంట్ పనిచేయలేదన్న విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తు చేస్తున్నారు. ప్రజలు ఉప ఎన్నికల్లో సెంటిమెంట్ కంటే డెవలెప్ మెంట్ కే అధిక ప్రాధాన్యత ఇస్తుందని చెబుతున్నారు.

### పోలింగ్ శాతంపైనే..

కాంగ్రెస్ ధైర్యం అదే. దీంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. బస్తీల్లో తిరుగుతున్నారు. కార్నర్ మీటింగ్ లు, రోడ్ షోలతో ప్రజలను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇక కులాలు, మతాల వారీగా కాంగ్రెస్ పార్టీ తమ ఓటు బ్యాంకును పెంచుకునే ప్రయత్నం చేస్తుంది. ముఖ్యంగా మైనారిటీ వర్గాలను ఆకట్టుకునేందుకు మహ్మద్ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇచ్చి ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంది. ఇక ముఖ్యమంత్రి కులాల వారీగా సమావేశమవుతూ వారికి భరోసా కల్పిస్తున్నారు. మంత్రులు కూడా విస్తృతంగా పర్యటిస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పోలింగ్ శాతం తక్కువగా ఉంటుంది. బస్తీ ఓట్లు ఎక్కువగా పోలయ్యేలా మంత్రులు, ఎమ్మెల్యేలు బాధ్యతలను తీసుకుని మరీ సర్వశక్తులు ఒడ్డుతున్నారు. మరి జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక కాంగ్రెస్ కు మరింత ఊపునిస్తుందా.? షాకిస్తుందా.? అన్నది చూడాలి.

# ఏపీలో అభివృద్ధి ఆగదు

ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాలో నిర్మిస్తున్న రామాయపట్నం పోర్ట్ సమీపంలో కొత్త రిఫైనరీ, పెట్రో రసాయనాల కాంప్లెక్స్ అభివృద్ధి చేసేందుకు ఆయిల్ ఇండియా (ఓఐఎల్)తో నాన్ బైండింగ్ అవగాహనా ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకున్నట్లు బీపీసీఎల్ కొద్దిరోజుల క్రితమే వెల్లడించిన సంగతి తెలిసిందే. రూ.లక్ష కోట్ల పెట్టుబడితో తలపెట్టిన ఈ ప్రాజెక్టును 2030 ఆర్థిక సంవత్సరాని కల్లా పూర్తి చేయాలన్నది లక్ష్యం. 9-12 మిలియన్ టన్నుల సామర్థ్యంతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టులో మైనారిటీ వాటా తీసుకోవాలన్నది ఓఐఎల్ ప్రణాళిక. ఇప్పటికే ఈ ప్రాజెక్టు కోసం 6,000 ఎకరాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేటాయించగా, ముందస్తు కార్యకలాపాలు జరుగుతున్నాయి.దేశీయంగా ఇంధన భద్రత, స్థిరత్వాన్ని సాధించేందుకు ఈ ఒప్పందం ఉపకరిస్తుందని, ఇంధనం-పెట్రో రసాయనాల్లో స్వయం సమృద్ధికి ఉపయోగ పడుతుందని బీపీసీఎల్ సీఎండీగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న రిఫైనరీస్ డైరెక్టర్ సంజయ్ ఖన్నా తెలిపారు. ఇంధన రంగంలో రిఫైనింగ్, నిల్వ, సరఫరా, పంపిణీ కార్యకలాపాలకు ఎంతగా కట్టుబడి ఉన్నామనేందుకు ఈ ఒప్పందం నిదర్శనమని ఓఐఎల్ సీఎండీ రంజిత్ రథ్ వివరించారు. దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా 1.5 మిలియన్ టన్నుల ఎథిలిన్ క్రాకర్ యూనిట్‌ను ఇక్కడ నెలకొల్పనున్నారు. భారీఎత్తున ఉద్యోగాల కల్పనకు ఈ యూనిట్ ఉపయోగ పడనుంది. దీనితో పాటు నుమాలీఘర్ రిఫైనరీ లిమిటెడ్ (ఎన్ఆర్ఎల్), ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావెన్‌కోర్ లిమిటెడ్ (ఫ్యాక్ట్)లతో కూడా ఇతర ప్రాజెక్టుల కోసం ఎంఓయూలు చేసుకున్నట్లు బీపీసీఎల్ తెలిపింది.ఎన్ఆర్ఎల్ సామర్థ్యాలను 3 ఎంఎంటీపీఏ నుంచి 9 ఎంఎంటీపీఏకు పెంచిన తర్వాత పెట్రోలియం ఉత్పత్తుల రవాణా కోసం బీపీసీఎల్, ఆయిల్ ఇండియా, నుమాలీఘర్ రిఫైనరీ త్రైపాక్షిక అవగాహనా ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం ప్రకారం సిలిగురి (పశ్చిమ బెంగాల్) నుంచి ముజఫర్‌పూర్ (బీహర్) మీదుగా మొఘల్‌సరాయ్ (ఉత్తర ప్రదేశ్) వరకు 700 కి.మీ. క్రాస్ కంట్రీ ప్రొడక్ట్ పైప్‌లైన్‌ను సంయుక్తంగా నిర్మించనున్నారు. దీని అంచనా వ్యయం రూ.3500 కోట్లు. మోటార్ స్పిరిట్, హైస్పీడ్ డీజిల్, విమాన ఇంధనం (ఏటీఎఫ్)లను రవాణా చేయడానికి రూపొందించిన ఈ పైప్‌లైన్‌లో బీపీసీఎల్‌కు 50% వాటా కలిగి ఉంటుంది. మిగతా 50% వాటా ఆయిల్ ఇండియా, ఎన్ఆర్ఎల్ చేతిలో ఉంటాయి. హరిత ఇంధనం, వ్యర్థాల నుంచి ఇంధన కార్యక్రమాలను బీపీసీఎల్ కొనసాగించనుంది. కోచి రిఫైనరీ సమీపంలోని బ్రహ్మపురం వద్ద రాబోయే బీపీసీఎల్ మున్సిపల్ ఘన వ్యర్థాల ఆధారిత కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ నుంచి ఉత్పత్తి అయ్యే ఫెర్మెంటెడ్ ఆర్గానిక్ మాన్యుర్, లిక్విడ్ ఫెర్మెంటెడ్ ఆర్గానిక్ మాన్యుర్‌లను రవాణా చేయడం కోసం ఫ్యాక్ట్‌తో బీపీసీఎల్ ఒప్పందం కుదుర్చుకుంది.

# బీఆర్ఎస్‌ను బీజేపీకి కేసీఆర్ తాకట్టు పెట్టారు

యాదవ్‌కు తమ మద్దతు ఉంటుందని క్రైస్తవ సంఘాల ప్రతినిధులు తెలిపారు.అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ భారత్ జోడో పాదయాత్ర ద్వారా ఏరాహుల్ గాంధీ దేశంలోని మైనార్టీలకు భరోసా ఇచ్చారని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మైనార్టీలను మభ్యపెట్టడానికి కుట్ర జరుగుతోందని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని, ఈ కేసును సీబీఐకి అప్పగించి 3 నెలలైనా స్పందించడం లేదని అన్నారు. ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో కేటీఆర్ విచారణకు గవర్నర్ ఇంకా అనుమతి ఇవ్వడం లేదని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్‌ల మధ్య రాజకీయ ఒప్పందం లేకపోతే ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని ప్రశ్నించారు.బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అయ్యే పరిస్థితి ఉందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. గతంలో కవిత కూడా ఇదే మాట చెప్పారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలకు జూబ్లీహిల్స్‌ను ప్రయోగశాలగా మార్చాయని ఆరోపణలు చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 8 చోట్ల డిపాజిట్లు రాలేదని అన్నారు. బీఆర్ఎస్ ఆత్మహత్య చేసుకుని బీజేపీకి అవయవదానం చేసిందని విమర్శించారు. ప్రధాని మోదీకి మద్దతిస్తున్న కేటీఆర్ ప్రమాదకరమని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లో కారు గుర్తుకు ఓటేస్తే కమలం గుర్తుకు ఓటేసినట్టేనని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ మంత్రివర్గంలో దళిత వర్గం నుంచి ఒక్కరికే చోటు దక్కిందని కానీ తాము మంత్రివర్గంలో నలుగురు దళితులకు అవకాశం కల్పించామని చెప్పపారు. అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌కి అవకాశం ఇచ్చామని తెలిపారు. అత్యంత నిరుపేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందించాలన్నదే తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు.

# అమ్మాయి మాట్లాడటం లేదని.. యువకుడి ఆత్మహత్య

సిద్దిపేట, : ప్రేమ విఫలమైందని ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై భరత్‌రెడ్డి తెలిపిన వివరాలు.. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం తిమ్మారెడ్డిగూడకు చెందిన పుల్‌మామిడి సంజీవ(27) ఓ అమ్మాయితో కొన్నేళ్లుగా ప్రేమలో పడ్డాడు. కానీ కొంతకాలంగా అమ్మాయి మాట్లాడటం లేదని మనస్తాపం చెందాడు. సోమవారం రాత్రి హైదరాబాద్, బీజాపూర్ జాతీయ రహదారి పూడూరు గేటు మిషన్ భగీరథ ట్యాంకు వద్ద విగతజీవిగా మారాడు. ఉదయం స్థానికులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పురుగు మందు తాగి మృతిచెంది ఉంటాడని తండ్రి జంగయ్య ఫిర్యాదు చేశారు.

# యాదగిరిగుట్టను ఆకాశ దీపోత్సవం





**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** కార్తీక పౌర్ణమి సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ప్రధానాలయం లో ఆకాశ దీపోత్సవం నిర్వహించారు ఆలయ అర్చకులు, ప్రధానాలయం లోని ధ్వజస్తంభానికి ఆకాశ దీపోత్సవం చేశారు.వేద మంత్రాలు,మంగళ వాయిద్యల నడుమ అంగరంగ వైభవంగా ఆకాశ దీపోత్సవ కార్యక్రమం జరిగింది.అలాగే కొండపైన విష్ణు పుష్కరిణి,శివాలయంలో కార్తీక దీపోత్సవం నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొని పూజలు చేసి దీపాలు వెలిగించారు ఆలయ ఈఓ రవి నాయక్.కార్తీక దీపోత్సవం లో భక్తులు పాల్గొని దీపారాధన చేశారు.కార్యక్రమంలో ఆలయ అధికారులు,ఆలయ సిబ్బంది,ఎస్పీఎఫ్ అధికారులు,భక్తులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహ స్వామికి ట్రాక్టర్ విరాళం

**- కార్తీక పౌర్ణమి కావడంతో భక్తుల కోలాహలం**





**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి ట్రాలీ తో సహా జాన్ డీర్ ట్రాక్టర్ ని విరాళంగా అందజేశారు తెలంగాణ జాన్ డీర్ ట్రాక్టర్ డీలర్లు ట్రాక్టర్ ని ఆలయానికి విరాళంగా ఈఓ రవి కి అందజేశారు.విరాళంగా అందజేసిన ట్రాక్టర్ కి ట్రాలీ కి పూజలు నిర్వహించారు అర్చకులు తెలంగాణ లో జాన్ డీర్ ట్రాక్టర్ల



అమ్మకాలు లక్షా యాభై వేలు పూర్తి చేసుకున్న సందర్భంగా కార్తీక పౌర్ణమి రోజున యాదగిరిగుట్ట ఆలయానికి ట్రాక్టర్ ను,ట్రాక్టర్ ట్రాలీ ని విరాళంగా అందజేసినట్లు తెలంగాణ జాన్ డీర్ ట్రాక్టర్ డీలర్లు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ జాన్ డీర్ ట్రాక్టర్ డీలర్లు,ఆలయ అర్చకులు,ఆలయ అధికారులు పాల్గొన్నారు. కార్తిక పౌర్ణమి కావడంతో భారీగా భక్తులు పాల్గొని సత్యనారాయణ వ్రతాలు దర్శనాలు చేసుకున్నారు.

# డాక్టరేట్ పొందిన లయన్ రెడ్డి శ్రీనివాస్ రావు కు ఘన సన్మానం



నాచారం(ప్రశ్న న్యూస్)సామాజిక సేవలో విశేషమైన కృషి చేస్తున్న రెడ్డి శ్రీనివాస్ రావు కు మాలేసియా మాస్ట్రో గ్లోబల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేసి, ఆయన చేస్తున్న అపారమైన సేవ కార్యక్రమాలను గుర్తిస్తూ ఈ అరుదైన గౌరవ దక్కిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో శాలువలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాతు బడుగుల హక్కుల కోసం పోరాటం, ఖమ్మం జిల్లాలోని ఒక మారుమూల గ్రామంలో మధ్యతరగతి వ్యవసాయ కుటుంబంలో జన్మించిన శ్రీనివాస్ రావు ఉన్నంత చదువుల కోసం హైదరాబాదుకు వచ్చి తొలి దశలో విద్యార్థి ఉద్యమాలలో చురుగ్గా పాల్గొన్నారని అనంతరం ఆయన దృష్టి సామాజిక సేవా కార్యక్రమాల వైపు మళ్లిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తున్న లయన్స్ క్లబ్ లో చేరిన శ్రీనివాస్ రావు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున వైద్య శిబిరాలు, సహాయ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలిండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్లో కీలక పాత్ర పోషించి, దాదాపు 15 ఏళ్ల పాటు హైదరాబాద్ జంటనగారల అధ్యక్షులుగా పనిచేస్తూ, ఈ హోదాలో ఆయన బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడరు. ఆయన నిస్వార్థమైన సేవ, సమాజ అభివృద్ధికి చేసిన కృషికి గుర్తింపుగా మాస్ట్రో గ్లోబల్ యూనివర్సిటీ ఈ గౌరవ డాక్టరేట్ అందించడం అభినందనీయమన్నారు. సామాజిక సేవకు శ్రీనివాస్ రావు జీవితాన్ని అంకితం చేయడం ఎందరికో ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఇంచార్జి. కేశపాగ రామచందర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు. మనోహర్, ఎంజేఫ్ రాష్ట్ర నాయకులు, అంజి మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఏళ్ళ సంతోష్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇడపాక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ ఫర్ నోట పై అవగాహన కల్పించిన గొర్లపల్లి సురేష్, సూరన్న

## ఇది ఒక స్పూర్తిదాయకమైన ఉద్యమం

హైదరాబాద్( ప్రశ్న న్యూస్) స్వతంత్ర భారతదేశంలో పార్టీలు గెలుస్తున్నాయి కానీ ప్రజలు గెలవడం లేదు. నాయకత్వపు లక్షణాలు లేని రాజకీయ నాయకులు అసెంబ్లీలో పార్లమెంటులో వెళ్తున్నారు. డబ్బుతో గెలిచిన నాయకులు సమాజంలో ఉన్న అవినీతిపై యుద్ధం చెయ్యగలరా.? ఓటుకు నోటును ప్రోత్సహించే నాయకులు సమాజాన్ని మార్చగలరా.? నాయకుల ప్రచారం పదవులకోసం మాత్రమే కానీ సమాజాన్ని మార్చాలనే ఉద్దేశం వారికి ఏమాత్రం లేదు.ఒకవైపు అవినీతి చేస్తున్న నాయకులు మరోవైపు రాజకీయ నాయకుల అవినీతిని చూస్తూ నోరుమూసుకుని గమ్మున ఉన్న ప్రజలు ఇంకొక వైపు కనీసం ఓటువేయడానికి కూడా సమయం కేటాయించనీ జనాలు ఓటు అడిగేవాడు దొంగ ఓటు వేసేవాడు ఇద్దరు దొంగలే అన్నట్టే ఉంది సమాజం తనవల్ల మారదు అని నాయకుడికి తెలుసు సమాజాన్ని మార్చలేడు అని ఓటర్లకు తెలుసు అయిన ఎన్నికలు వచ్చిన ప్రతిసారి రాజకీయ నాయకుడు రావడం దండం పెట్టడం గెలిస్తే ఏదో చేస్తాను అని చెప్పడం దానిని ఓటర్లు నమ్మడం నమ్మి మోసపోవడం తీర పార్టీలు మారడం అనేది వ్యసనంలా నేటి యువతలో అంటుకు పోయింది,కాబట్టి ఓటర్లకు నోట గురించి తెలుసుకోవాలి.ఎవరు నచ్చకపోతే నోటకైన వెయ్యండి కానీ ఇంట్లో కూర్చొని ఓటును దుర్వినియోగం వేయకండి.రాజకీయ నాయకులు ఎందుకు నచ్చడం లేదోరాజకీయ నాయకుల విధానం భారతదేశంలో ఎలా ఉందో నోటితో చెప్పకున్నా కానీ ఓటుతో చెప్పుకోవచ్చు అందుకే నోటను పొందుపరిచారు. దేశం గురించి కావచ్చు, దేశ రాజకీయాల గురించి బహిరంగంగా చర్చిస్తే దుమ్మెత్తిపోస్తారు.అదే ఓటు ద్వార తెలియజేస్తే చట్టసభల్లో ఓటు మీద నోట మీద చర్చ జరుగుతుంది.కొందరికి కొన్ని సందేహాలు ఉంటాయి.నోటకు ఓటు వేస్తే ఓటు వృధా అవుతుంది కదా వెయ్యడం ఎందుకు అని ప్రశ్నలు రావచ్చు,బరిలో మూడు బలమైన పార్టీలు ఉన్నప్పుడు గెలిచేది ఒక్కరని మనకు తెలిసినప్పటికీ కూడా మనం ఓటు వేస్తాముఓడిపోయినా పార్టీలకు మనం వేసిన ఓటు వృధా పోయినట్ల మరి.?ప్రశ్నకు ప్రశ్నే సమాధానంనోటకు జనాలు ఎక్కువగా ఓట్లు వేస్తే దేశం మొత్తం చర్చనీయంగా మారుతుంది నోటకు ఓటు వేసేవారికి రాజకీయ నాయకులు ఎవరు నచ్చడం లేదా.?ఎందుకు నచ్చడం లేదు.? చాలామంది నిలబడినప్పటికీ నచ్చకపోవడానికి గల కారణాలు ఏంటి.? అనే చర్చ ప్రారంభం అవుతుంది. ఓడిపోయినా పార్టీలు ఓడిపోయిన నాయకులు ఓటమికి గల కారణాలు ఏమిటో అని దీర్ఘలోచనలో పడిపోయి నిజాలు తెలుసుకుంటారు.నోటకు ఓటు వేస్తున్న ఓటర్లు కూడా ఎందుకు వేస్తున్నారో వారిని అడిగితే వారు కూడా నిప్పులాంటి నిజాలు చెప్తారు.సమాజంలో మార్పు కనిపించడం లేదంటే రాజకీయ నాయకులకు వేసిన ఓటు వృధా అవుతుంది అని స్పష్టం అవుతుంది.అదే ఓటు నోటకు వేస్తే నాయకులమీద నాయకుల తీరుతెన్నులమీద పోరాటం చేసినవారం అవుతాము.నోటకు ఓటు వేసినంత మాత్రన ఎవరో ఒకరు గెలిచి తీరాల్సిందే, కానీ నోట కు ఎక్కువ ఓట్లు పడడం ద్వార సుప్రీం కోర్టులో కూడా చర్చ జరుగుతుంది.ఓటు వేయకుండా మౌనంగా ఉండకండి కనీసం నోట కైన వెయ్యండి అని చెప్తున్నాం.నోట అనేది ఎన్నికల




సంఘం కూడా పెట్టింది అంటే దానికి ఎంతోకొంత గౌరవం ఉందని అర్థం చేసుకోవాలి.అసలు ఓటు వేయకుండా ఇంట్లో ఉండకండి కనీసం నోట కైన వేసుకోవచ్చు అనే వెసులుబాటు ఎన్నికల సంఘం కలిపించినప్పుడు ఓటు వేయకుండా ఇంట్లో ఉంటే ప్రయోజనం ఏంటి.?ఓటు హక్కును వినియోగించనివారి రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, ప్రభుత్వ పథకాలు, రద్దు చెయ్యాలి అంతమాత్రమే కాకుండా వారిని దేశం నుండి బహిస్కరించాలి.ఎవరికైనా ఓటు వెయ్యండి కానీ ఇంట్లో కూర్చొని ఓటు వేయకుండా ఉండకండి దశాబ్దా రాజకీయాలను పరిశీలిస్తే ఓటు ద్వార గెలిచిన రాజకీయ నాయకుల ఆస్తులు పెరిగాయి కానీ సమాజంలో మార్పులు జరగలేదు కాబట్టి ఓటు వేసేవారు వేటిరేఖత చూపడానికి నోట ఓటు వెయ్యండి.దేశంలో కొత్త చర్చను ప్రారంభించండి - చర్చ కొత్తగా ప్రారంభం అయితే చట్టసభల్లో వెళ్ళేది ఖచ్చితంగా యువకులే.

# పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను

# వెంటనే విడుదల చేయాలి

**- విద్యాసంస్థల యాజమాన్యాలు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిస్తున్న బంద్ కు పి డి ఎస్ యూ సంపూర్ణ మద్దతు**

**- పిడిఎస్ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బొల్లగ్గారి కిరణ్ కుమార్, రాష్ట్ర నాయకులు బాల్ రాజ్**

ఓయూ (ప్రశ్న న్యూస్) ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి డి ఎస్ యూ) ఆధ్వర్యంలో బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వద్ద ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ బొల్లగ్గారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలోని గత, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వంలు గత నాలుగు సంవత్సరాల నుంచి పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థుల చదువుల కోసం ఇవ్వవలసిన స్కాలర్షిప్స్, ఫీజు రీఎంబర్స్మెంట్ ఇవ్వకపోవడం వలన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. విద్యార్థులు పై చదువులు చదువుకోలేక, ఫీజులు కట్టలేక చదువులను అర్ధంతరంగా మధ్యలోనే ఆపివేసే పరిస్థితి వచ్చింది. ఒకవైపు విద్యార్థులు ఫీజులు కట్టలేక మరోవైపు విద్యాసంస్థల యజమాన్యాలు తమకు ఇవ్వవలసిన సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడం వలన విద్యార్థులకు యజమాన్యాలకు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. మరోవైపు విద్యాసంస్థల యాజమాన్యాలు తమకు రావలసిన పెండింగ్ ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు రాక అప్పులు చేసి దిక్కుతోచని పరిస్థితులలో ఉన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితులలో, తప్పనిసరి పరిస్థితులలో విద్యాసంస్థల యాజమానాలు తమకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వచ్చేంతవరకు విద్యాసంస్థలకు బంద్ ను ప్రకటించాయి. ఈ సందర్భంగా డిగ్రీ ఇంజనీరింగ్, ఫార్మసీ, నర్సింగ్, ఎంసీఏ, ఎంబీఏ కళాశాలాలు మూతపడ్డాయి. ఈ న్యాయమైన బందుకు పిడి ఎస్ యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంది అన్నారు. ఇకనైనా ప్రభుత్వం కక్షపూరిత ధోరణికి పోకుండా విద్యార్థుల జీవితాలను, భవిష్యత్తును ఆలోచించి వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జరిగే విద్యాసంస్థల బందుకు మా సంపూర్ణ మద్దతు ఇవ్వడమే కాకుండా జరిగే పోరాటాల్లో భాగస్వామ్యమై విరామం ఎరుగని పోరాటాలు



కొనసాగిస్తామని, రాష్ట్రవ్యాప్త విద్యార్థి పోరాటాలకు రూపకల్పన చేస్తామని, పెండింగ్ ఫీజు రియాంబర్స్ మెంట్స్, విడుదల అయ్యేంతవరకు దశల వారి కార్యక్రమాలను రూపొందించి పోరాటాల ద్వారానే పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ సాధిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ రాష్ట్ర నాయకులు ఎన్. బాలరాజు, పి డి ఎస్ యూ నాయకులు, ఓయూ వరుణ్, ప్రేమ్, సపన్, అనిరుద్, రాకేష్, రవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే కుట్ర:

సత్తుపల్లి, : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ నాయక్ మాట్లాడుతూ, ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించే కుట్రలు చేస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సోయం బాబురావులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏఐసీసీ భవనం ముందు నిరసన ధర్నాకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు.

## ఇంట్లోకి చొరబడిన యువకుడు.. పోలీసులకు అప్పగింత

వరంగల్ వెస్ట్, : %నల్లబెల్లి: వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని ఓ గ్రామంలో వివాహిత పట్ల అసభ్యంగా ప్రవర్తించిన యువకుడికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన సంఘటన రాత్రి చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల మేరకు శనిగరం గ్రామానికి చెందిన ఓ యువకుడు ముచ్చింపుల తండాలోని ఓ ఇంట్లోకి గుట్టు చప్పుడు కాకుండా చొరబడి వివాహితతో అసభ్యంగా ప్రవర్తించాడు. కుటుంబ సభ్యులు గమనించి సదరు యువకుడిని పట్టుకొని చెట్టుకు కట్టేసి చితక బాదారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై గోవర్ధన్ సంఘటనా స్థలానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. గాయాల పాలు కావడంతో నిందితుడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. బాధితుల నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.

## యువతికి బెదిరింపు

వర్ధన్నపేట, : సామాజిక మాధ్యమాల్లో యువతి చిత్రాలు పెడతానంటూ బ్లాక్‌మెయిల్ చేసిన ఒకరిని అరెస్టు చేసినట్లు పరకాల రూరల్ సీఐ రంజిత్‌రావు తెలిపారు. దామెర పోలీస్‌స్టేషన్‌లో ఆయన వివరాలు వెల్లడించారు. దామెరకు చెందిన ఓ యువతి సంవత్సరం కాలంగా అమెరికాలో విద్యనభ్యసిస్తోంది. ఈక్రమంలో ఆత్మకూరు మండలం అక్కెంపేట గ్రామానికి చెందిన కక్కెర్ల అనిల్‌కుమార్ యువతి చరవాణి నంబరుకు సందేశాలు పంపుతూఉండేవాడు. యువతి చరవాణి నంబరును మార్చగా, సామాజిక మాధ్యమాల్లో సందేశాలను పంపిస్తూ ఉండేవాడు. ఆమె చిత్రాలను సామాజిక మాధ్యమాల్లో పెడతానంటూ బెదిరించసాగాడు. సామాజిక మాధ్యమాల్లో పెట్టకుండా ఉండడానికి డబ్బులు కావాలని బెదిరించగా, ఆమె రూ.50 వేలను పంపించింది. అనంతరం అనిల్‌కుమార్ మరో రూ.లక్ష కావాలని, ఇవ్వకుంటే అమెరికా ఇమ్మిగ్రేషన్ కేంద్రంలో ఫిర్యాదు చేసి, భారత్‌కు తిరిగి రప్పిస్తానంటూ బెదిరించాడు. దీంతో సదరు యువతి విషయాన్ని తండ్రికి తెలపగా, సోమవారం దామెర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారించగా, అనిల్‌కుమార్ తానే చేసినట్లు ఒప్పుకోవడంతో పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## సర్దుబాటు చేసినా ఉపాధ్యాయుల మిగులే!

ములుగు, : జిల్లాలో ఉపాధ్యాయులను సర్దుబాటు చేసినా ఇంకా మిగులే ఉన్నారు. కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను బట్టి నిబంధనల ప్రకారం ఉండాల్సిన వారికంటే ఎక్కువే ఉన్నారు. వారిని ఏం చేయాలో పాలుపోక జిల్లా విద్యాశాఖ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు మొత్తం 361 ఉండగా.. వీటి పరిధిలో ఎస్జీటీలు, స్కూల్ అసిస్టెంట్లు కలిపి 1,177 మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. ఇటీవల అధికారులు గణాంకాలు తీయగా.. జిల్లాలో 202 మంది మిగులు టీచర్లు ఉన్నట్లు తేలింది. వీరిలో ఆరు పాఠశాలకు ఆరుగురిని సర్దుబాటు చేయగా.. 196 మంది మిగులు ఉన్నారు.

## ఎంజీఎంలో వైద్యం పొందండి సులువుగా..

నర్సంపేట,: ఎంజీఎం ఆసుపత్రి: ఉత్తర తెలంగాణ పేద రోగులకు పెద్ద దిక్కు ఎంజీఎం ఆసుపత్రి. ఇంత పెద్దాసుపత్రికి రోజూ వచ్చే వందలాది మంది రోగులకు సులభంగా సేవలందించటం కోసం ఒక్కో వైద్య సేవకు ఒక్కో గదిని ఏర్పాటు చేశారు. ఓపీ చీటీ తీసుకునే సమయంలోనే రోగులకు కావాల్సిన సేవను అడిగి అది లభించే గది నెంబర్, విభాగాన్ని పేర్కొంటారు. చాలా మంది దూర ప్రాంత ప్రజలు ఆసుపత్రికి వచ్చి తాము పొందాల్సిన వైద్య సేవల కోసం వెతుక్కోకుండా నేరుగా తమకు అవసరమైన వైద్య సేవలందించే గదులకు వెళ్లొచ్చు.

## నకిలీ ఫోన్ పేతో మోసం.. దుకాణదారులు పట్టుకొని దేహశుద్ధి

మెదక్, : మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామశివారులో నకిలీ ఫోన్ పే, యాప్‌ల ద్వారా దుకాణదారులను మోసం చేస్తున్న ఇద్దరు వ్యక్తులను స్థానికులు పట్టుకుని దేహశుద్ధి చేశారు. మేడ్చల్ కు చెందిన స్వామి, బండ తిమ్మాపూర్ కు చెందిన సాయి అనే వ్యక్తులు కిరాణా దుకాణాల్లో సామాగ్రి కొనుగోలు చేసి, నకిలీ ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించి, ద్విచక్ర వాహనంపై పారిపోతున్నారని దుకాణదారులు తెలిపారు. బుధవారం ఉదయం వారిని పట్టుకుని ఫోన్లు స్వాధీనం చేసుకుని దేహశుద్ధి చేశారు. ఇలాంటి మోసాలు చాలా కాలంగా జరుగుతున్నాయని, తాము చాలా నష్టపోయామని దుకాణ యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు.

## వృద్ధుడు ఉరివేసుకొని ఆత్మహత్య!

మానకొండూరు, : ఓదెల మండలం భీమరపల్లి గ్రామానికి చెందిన 90 ఏళ్ల భీమరి భూమయ్య రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. పోత్కపల్లి ఏఎస్ఐ కృష్ణ, రైటర్ రాజు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. కుటుంబ సభ్యుల వాంగ్మూలం ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. భూమయ్య ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## పద్మశాలి సంఘం సభ్యత్వ స్వీకరణకు శ్రీకారం, రూ 10 రుసుము

హుజూరాబాద్, : సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం త్వరలోనే సభ్యత్వాల స్వీకరణకు శ్రీకారం చుట్టింది. సభ్యత్వ రుసుము ?10గా నిర్ణయించబడింది. 18 ఏళ్లు నిండిన ప్రతి పురుష, మహిళ పద్మశాలీ సభ్యత్వానికి అర్హులు. త్వరలోనే ఎన్నికల ప్రక్రియ చేపట్టనున్నట్టు సంఘం తెలిపింది. ఈ సమావేశంలో అధ్యక్షులు గుంటుక పురుషోత్తం, ఉపాధ్యక్షులు కోడం వెంకటేశం, ప్రధాన కార్యదర్శి దూడం శివప్రసాద్, సహాయ కార్యదర్శి జిందం రవీందర్, కోశాధికారి గాజుల సదానందం, కార్యవర్గ సభ్యులు దాసరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల శివాలయంలో భక్తుల రద్దీ, దీపారాధనతో శివయ్యకు పూజలు

చొప్పదండి, : మండల కేంద్రంలోని శివాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా తెల్లవారుజాము నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శివయ్యకు దీపారాధన చేస్తున్నారు. భక్తుల కోరికలు తీర్చే శివయ్యకు అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఈ పవిత్రమైన రోజున భక్తులు తమ మొక్కులు చెల్లించుకోవడానికి పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుంటున్నారు.

## కోరుట్ల అయ్యప్ప దేవాలయంలో 35 మంది స్వాములకు దీక్షా మాలాధారణ

కోరుట్ల, : కోరుట్ల అయ్యప్ప దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా 35 మంది అయ్యప్ప స్వాములు దీక్షా మాలాధారణ స్వీకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ పాలెపు రాముశర్మ గారు పంచామృతాలతో మూలమూర్తికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి, మాలాధారణ చేశారు. దీక్షా నియమాలు పాటిస్తూ శబరియాత్ర చేస్తే సత్ఫలితాలు పొందుతారని తెలిపారు.



# కరోనా విపత్కర కాలంలో ట్రస్ట్ సభ్యులు చూపిన సేవలు - నిబద్ధత మరువలేనివి

**- సాయిబాబా ఆలయ నిర్వాహకులు : వారాల దేవయ్య**

**- సామాజిక సేవలకు గుర్తింపు - ట్రస్ట్ సభ్యులకు ఘన సన్మానం**




వేములవాడ (ప్రశ్న న్యూస్) కార్తీక పౌర్ణమి సందర్భంగా వేములవాడ పట్టణంలోని సాయినగర్ బాబా ఆలయంలో ఆధ్యాత్మిక వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ జగదీశ్వరానంద గిరి స్వామివారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులు స్వామివారి దివ్యదర్శనం కోసం భారీగా తరలివచ్చారు. అనంతరం ఆలయ నిర్వాహకులు వారాల దేవయ్య "మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు" ఆధ్వర్యంలో గత కరోనా కాలం నుండి అన్నదానం,పలు సేవా కార్యక్రమాలతో సమాజానికి అండగా నిలుస్తున్న ట్రస్టు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దేవయ్య మాట్లాడుతూ "సమాజ సేవే నిజమైన భగవత్ సేవ" అని,కరోనా సమయంలో చూపిన సేవా నిబద్ధత మరవలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు సభ్యులు,ఆలయ అర్చకులు,భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ పౌలస్తేశ్వరాలయంలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**-శివనామస్మరణతో భక్తుల రద్దీ**

**-కోరికలు నెరవేరుతాయని నమ్మకం**

**-మనస్సు తాజాగా,బలంగా మారి సమస్యలను అధిగమించబడును**



జగిత్యాల(ప్రశ్న న్యూస్) శ్రీ పౌలస్తేశ్వరాలయంలో కార్తీకపౌర్ణమిని ఘనంగా జరుపుకున్నారు. శివాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దీపారాధనలు జరుగుతున్నాయి. ముఖ్యంగా ఉసిరి చెట్టు కింద దీపారాధన, భక్తులు దానధర్మాలు చేస్తూ పుణ్యం సంపాదించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ భారతపు భూమయ్య, ఈఓ సురేందర్, ప్రధాన అర్చకులు గోవర్ధన్ శర్మ, అర్చకులు గోపాల్ శర్మ, మధుకర్,ఇన్స్పెక్టర్ రాజమౌళి, సభ్యులు కొండల్ రావు, సత్యనారాయణ, వినితా, రంగు రాజయ్య, డా.నాగరాజు తదితరులు పాల్గొన్నారు. జగిత్యాల జిల్లా నుండి 7 కిలోమీటర్ల దూరంలో ధర్మపురి రోడ్డులో ఉన్న పొలాస గ్రామంలో పౌలస్తేశ్వరాలయం చాలా ప్రసిద్ధి చెందింది.వ్యవసాయ పొలాలతో చుట్టుముట్టబడిన ఈ ఆలయం యెన్ హెచ్-16 కి సమీపంలో ఉంది, ఇది మంచి ప్రార్థనా స్థలం మరియు మంచి సందర్శనా స్థలం. ఇక్కడ పూజించబడే శివలింగం (స్వయం భూ) దాని ఆవిర్భావం నుండి అన్ని వర్గాల ప్రజలను ఆకర్షిస్తుంది.ఇక్కడ స్థానిక నివాసితులు మనం మంచి మనసుతో ప్రార్థిస్తే మన కోరికలు నెరవేరుతాయని నమ్ముతారు. శివరాత్రి సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి చాలా మంది ఈ ఆలయాన్ని సందర్శించడానికి ఇక్కడకు వస్తారు.ఈ ఆలయంలో మనం సప్త మాతృకలు, నాగదేవత, ఆంజనేయ స్వామిని చూడవచ్చు. ఇక్కడ మనం గొప్ప శిల్పాలను చూడవచ్చు. ఈ ఆలయాన్ని సందర్శించడం వల్ల మన మనస్సు తాజాగా,బలంగా తయారవుతుంది, మన సమస్యలను అధిగమించడానికి ఇది సహాయపడుతుంది.

**- స్థల పురాణం**

రావణ బ్రహ్మ తాత కులత్య బ్రహ్మ ఒకసారి కాశీకి వెళ్ళేటప్పుడు ఇక్కడ పోలాసలో విశ్రాంతి తీసుకున్నాడు. శివుడు తన కలలో వచ్చి నేను ఇక్కడే ఉన్నానని చెప్పాడు. నన్ను పోలాసలో ప్రతిష్టించినది ఇక్కడే అని శివుడు చెప్పిన మాటలను బట్టి పౌలస్తీశ్వర బ్రహ్మ తన దివ్య దృష్టితో (దివ్య దృష్టి) శివలింగం కనుగొనబడింది మరియు ఒక రోజులో తగిన ఆలయాన్ని నిర్మించారు.

# సదర్ సమ్మేళనంను విజయవంతం చేయాలి

**యాదవ సంఘం నాయకులు**



యాదగిరిగుట్ట(ప్రశ్న న్యూస్) శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో ఈనెల 8వ తారీకు శనివారం రోజున సాయంత్రం 6గం. భువనగిరి జూనియర్ కళాశాలలో నిర్వహించనున్న సదర్ సమ్మేళన కార్యక్రమానికి జిల్లా నుంచి యాదవ సంఘం నాయకులు యాదవ యువత ప్రతి ఒక్కరు యాదవ కుల బంధువులందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు పుట్టా వీరేశం యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం యాదగిరిగుట్ట మండలంలో యాదవ సంఘం ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముఖ్యర్ల సతీష్ యాదవ్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోనే గణంగా రెండోసారి నిర్వహించే సదరు సమ్మేళన కార్యక్రమానికి యాదవ కుల బంధువులు అందరూ భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీక్రిష్ణ యాదవ సంఘం నాయకులు గుండబోయిన సురేష్ యాదవ్, నక్కల చిరంజీవి యాదవ్,ఆవుశేటి రమేష్ యాదవ్, పర్వతం రంజిత్ యాదవ్, ఆఖిల బారతయాదవ మహసభ యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు పసుల బాలయ్య యాదవ్, నియోజకవర్గం అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష దీపాలతో దేదీప్యమానంగా వెలుగొందిన భీమేశ్వరాలయం

**- వైభవంగా కార్తీక దీపోత్సవం**

**- లక్ష దీపోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా : ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ హాజరు**





వేములవాడ (ప్రశ్న న్యూస్)కార్తీక పౌర్ణమి సందర్భంగా వేములవాడలో బుధవారం కార్తీక దీపోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తి భావంతో భక్తులు ఆలయ ప్రాంగణాన్ని దీపాలతో కాంతులీనజేసారు.భీమేశ్వర ఆలయం పరిసరాల్లో, భీమేశ్వర సదన్‌లో జరిగిన సామూహిక లక్ష దీపోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్ హాజరై దీపం వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్తీక మాసంలో దీపప్రజ్వలనకు ప్రత్యేకమైన ప్రాధాన్యం ఉందని, ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు సమాజంలో సానుకూలత, సత్సంకల్పాలను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఓ రమాదేవి,వేములవాడ ఆర్డీఓ రాధాబాయి,ఆలయ అర్చకులు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.భక్తుల నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగి, కార్తీక దీపోత్సవం విశేష ఆకర్షణగా నిలిచింది.

# కార్తీక పౌర్ణమి ధీపారాధనతో సకల సౌక్యాలు





అమనగల్ (ప్రశ్న న్యూస్) కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి అత్యంత మహిమాన్వితమైనది. జన్మ జన్మల పాపాలు పోగొట్టే అద్భుతమైన రోజు. ఈ రోజు శివ, శైవ క్షేత్రాలన్నీ భక్తుల పూజలతో కళకళాడాయి తెల్లవారు జాము నుంచి భక్తులు ఆలయాలకు పోటెత్తారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు విశేషమైన కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాలయాలలో 365 వత్తులతో దీపాలు వెలిగించారు. మహిమాన్వితమైన, మహాశివరాత్రికి సమానమైన కార్తీక మాస పౌర్ణమి నాడు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా దీపారాధన చేయడంతో సకల సంపదలు సౌభాగ్యాలు సిద్ధిస్తాయని భక్తులు తెలిపారు. కార్తీక మాసం అంటేనే దీపారాధనకు అత్యంత విశిష్టమైన ప్రాముఖ్యత ఉంటుందని, ఒక వేళ ప్రతిరోజు దీపం వెలిగించడం కుదరని వాళ్ళు సోమవారాలు, ఏకాదశి, ద్వాదశి, పౌర్ణమి వంటి తిథులలో దీపం వెలిగిస్తారు. అది కూడా సాధ్యపడని వాళ్ళు కార్తీక పౌర్ణమి రోజు 365 వత్తులు ఉన్న గుత్తి దీపాన్ని తీసుకుని వెలిగిస్తారు. సంవత్సరానికి 365 రోజుల లెక్కన ఒక్కో రోజుకు ఒక్కో దీపం లెక్క అలా వెలిగిస్తారని భక్తులు తెలిపారు.

**జనసంద్రంగా మారిన త్రిపురాంతకేశ్వర శ్రీ**

**వీరభద్ర స్వామి ఆలయం**

ఆమనగల్ మండల పరిధిలోని అయ్యసాగరం త్రిపురాంతకేశ్వర శ్రీ వీరభద్ర స్వామి దేవాలయానికి భక్తుల తాకిడి తారాస్థాయికి చేరింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం నాడు తెల్లవారుజాము నుండే అభిషేకాలు, ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయని ఆలయ పూజారి ప్రసన్న తెలిపారు. అలాగే కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించబడ్డాయని జైపాల్ తెలిపారు. ప్రత్యేకంగా 365 వత్తులతో దీపారాధన చేయడంలో మహిళలు సందడి చేసారు. అలాగే శివాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించినట్లు ఆలయ పూజారి శేఖర్ తెలిపారు.

365 వత్తులతో దీపారాదన చేయడంలో మహిళలు సందడి చేయగా ఆలయ పరిసర ప్రాంతమంతా దీపాలతో దేదీప్యమానంగా మారింది.

# మాగంటి గోపినాధ్ సేవలు మరువలేనివి..!!

**- బిఆర్ఎస్ అభ్యర్థి సినీతకు మద్ధతుగా గిరిబాబు ర్యాలీ.**





జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) నవంబర్ 05 : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని వెంగళ్‌రావు నగర్ డివిజన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీతకి మద్దతుగా బుధవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు, ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన వాగ్దానాలతో పాటు ఎన్నికల్లో హామీ ఇవ్వని ఎన్నో పనులను, పథకాలను ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికై కృషిచేసిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి మాగంటి గోపీనాథ్ చేసిన సేవలు మరువలేనివని, గోపీనాథ్ సేవలు కొనసాగాలంటే నవంబర్ 11న జరిగే ఎన్నికల్లో 3వ నెంబర్ పై ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు, వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యాల వెంకట అప్పారావు, బానోత్ కుమార్ మరియు తదితరులు నాయకులు పాల్గొన్నారు నగర్ డివిజన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీతకీ మద్దతుగా ఈరోజు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ర్యాలీ నిర్వహించబడింది.

# దాతృత్వానికి ప్రతీకగా నిలుస్తున్న "మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్" సేవలు

**- కార్తీక పౌర్ణమి సందర్భంగా అన్నదానం,పండ్లు,స్వీట్లు, మినరల్ వాటర్ పంపిణీ**

**- దాతల సహకారమే సామాజిక సేవకు పునాది**

**- ట్రస్ట్ నిర్వాహకులు : మధు మహేష్**



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో "మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్" ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా భక్తిపర వాతావరణంలో అన్నదాన కార్యక్రమం బుధవారం విజయవంతంగా నిర్వహించబడింది. రాజన్న ఆలయ సమీపంలో జరిగిన ఈ సేవా కార్యక్రమంలో భక్తులకు, పేదలకు అన్నదానం, అరటిపండ్లు, స్వీట్లు, మినరల్ వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ "భక్తుల ఆశీస్సులతో, దాతల సహకారంతో గత 1657 రోజులుగా నిరంతరంగా పేదలకు భోజనం అందిస్తూ సేవ కొనసాగిస్తున్నాం. ఈ 'అన్నపూర్ణే సదాపూర్ణే... శంకర ప్రాణ వల్లభే...' నినాదంతో మేము చేపట్టిన సేవా యజ్ఞం మరింత విస్తరిస్తోంది" అన్నారు. బుధవారం అన్నదాతలుగా డాక్టర్ వరప్రసాద్%-%స్వేత దంపతులు, ఖతార్‌లో ఉన్న దుర్గ చంద్రశేఖర్ - రేణుక దంపతులు, ద్వారక శేఖర్-శ్రీదేవి దంపతులు, ఉగిలె అమ్మాయి కుటుంబ సభ్యులు, వజ్జల పద్మ-రాజేందర్ శర్మ దంపతులు, అలాగే పలు గుప్తదాతలు అన్నదానంలో పాల్గొన్నారు. కొందరు తమ పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, కుటుంబ వేడుకల సందర్భంగా ఈ సేవలో భాగస్వాములు కావడం విశేషం. శాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు-స్నేహలత, ప్రతాప్-స్వప్న సంపత్, నగుబోతు రవీందర్-జ్యోతి, గణాచారి మఠం సాంబశివు-శైలజ, దేవరాజు బాలచందర్ రాజు-ఉమ, రామడుగు శ్రీలత కుటుంబ సభ్యులు, ప్రజ్ఞ-శరత్చంద్ర, శిరీష-సాయిచంద్ర, శర్వాణి-రవిచంద్ర దంపతులు, చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ సహకారం అందిస్తున్నారని, "రాజన్న సన్నిధిలో ఒక్క పూట అన్నం పెట్టడం అనేది భక్తి, మానవత్వానికి ప్రతీక. పేదల కడుపు నింపడంలో ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ సేవలో పాలుపంచుకోవచ్చు" అని దాతలను ఆహ్వానించారు. ఈ సేవా కార్యక్రమంలో డాక్టర్ బెజ్జంకి రవీందర్, గొంగళ్ల రవికుమార్,వొడ్యాల వేణు, నాగుల చంద్రశేఖర్,మహ్మద్ అబ్దుల్ రఫీక్,నక్క వేణు,సగ్గు రాహుల్, ఉగిలె అమ్మాయి, గౌరవేని దేవయ్య తదితరులు పాల్గొన్నారు. రాజన్న సన్నిధిలో "మై వేములవాడ" ట్రస్ట్ చేపట్టిన ఈ నిరంతర అన్నదాన యజ్ఞం వేములవాడలో దాతృత్వానికి నూతన దిక్సూచిగా నిలుస్తోంది.

## శ్రీ సాయిబాబా ఆలయంలో ఘనంగా కార్తీక వ్రతాలు

- అధిక సంఖ్యలో భక్తుల హాజరు
- ఆధ్యాత్మిక వాతావరణంతో మారు మ్రోగిన ఆలయ ప్రాంగణం
- వేములవాడ సాయిబాబా ఆలయ అధ్యక్షులు : వారాల దేవయ్య



వేములవాడ (ప్రశ్న న్యూస్) కార్తీక పూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం వేములవాడలోని శ్రీ సాయిబాబా సేవా సంస్థ ఆలయంలో సాయి సత్య వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఈ వ్రత మహోత్సవంలో సుమారు 150 మంది దంపతులు పాల్గొని, భక్తిశ్రద్ధలతో సాయిబాబాను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాన ఆధ్యాత్మిక గురువుగా మలయాళ సద్గురు ఆశ్రమ వాసి శ్రీ శ్రీ శ్రీ జగదీశ్వరానంద స్వామి (జగదీశ్వర ఆశ్రమం, కోరుట్ల) విచ్చేసి భక్తులకు అనుగ్రహ భాషణం అందించారు. అనంతరం స్వామి సాయిబాబా సేవా తత్వాన్ని, భక్తి మార్గాన్ని వివరించి, సమాజంలో ప్రేమ, సేవా భావం పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఈ వ్రతంలో దాతలు,భక్తులు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ నామాల ఉమా లక్ష్మీరాజం, నిత్యానందరావు,మై వేములవాడ అన్నదాన ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్ బి. రవీందర్, జి. రవీందర్,వొడ్యాల వేణు,వద్ల వేణు,తదితరులు సాయిబాబా సేవా కార్యక్రమాలకు సహకరించారు. వీరిని ఆలయ కమిటీ ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు వారాల దేవయ్య మాట్లాడుతూ "ప్రతి సంవత్సరం కార్తీక పూర్ణిమ సందర్భంగా జరిగే ఈ వ్రత మహోత్సవానికి వేలాది మంది భక్తులు హాజరై, సాయిబాబా కృపకు పాత్రులవుతున్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన దాతలు, సేవా వృందం, భక్తులందరికీ కృతజ్ఞతలు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోనమ్మగారి నాగరాజు, గంప రాజేందర్, కూర రమేష్,పీచర రవీందర్ రావు,తడగొండ కృష్ణస్వామి,తొగరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

# ముఖేశ్వర స్వామి దేవాలయం

శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) కార్తీక శుద్ధ పౌర్ణమి లేదా కార్తీక పున్నమి అనగా కార్తీక మాసములో శుక్ల పక్షములో పున్నమి తిథి కలిగిన 15వ రోజు కార్తీకమాసములో పౌర్ణమి రోజు చాలా పవిత్రమైనదిగా భావిస్తారు ఈ కార్తీక పౌర్ణమి అనేది హరి,హరులకు అత్యంత ప్రీతికరమైన మాసం. అన్ని మాసాల్లోను కార్తీక మాసానికి ఒక ప్రత్యేకత కలిగినది అని వేదాలు పురాణాలు చెబుతున్నాయి. శివునికి విష్ణువునకు ఇద్దరికీ ఎంతో ఇష్టమైన మాసం. శ్రీ కాళహస్తిలోని వాయు లింగ క్షేత్రంలో వేడం దగ్గర ఉన్న ముక్తేశ్వర స్వామి ఆలయం కార్తీక పౌర్ణమి ఒక్కసారి దర్శించుకుంటే చాలు సకల పాపాలు నశించి,మోక్షం లభించడం ఖాయం. ఇక్కడ భక్తులు వచ్చి స్వామివారి దర్శించుకునేసి దీపాలు నాగశిలకే అభిషేకాలు అన్ని చేస్తుంటారు. వేడం గ్రామానికి వెళ్లే మార్గమధ్యంలో వెలసిన శ్రీ ముఖేశ్వర స్వామి దేవాలయం. శ్రీకాళహస్తి నుంచి వేడం గ్రామానికి వెళ్లే మార్గమధ్యంలో శ్రీ ముకేశ్వర స్వామి దేవాలయం వెలసింది. ఆలయ పూజారి లక్ష్మీనరసింహ శర్మ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా శ్రీ శ్రీముకేశ్వర స్వామి వారి దేవస్థానం ప్రధాన అర్చకులుగా పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. స్వామి వారి మహిమ గురించి శ్రీకాళహస్తి మహత్యంలో 30 వ అధ్యాయంలో ముకేశ్వర ఘట్టంతో తెలియబడిందన్నారు. ఇక్కడ మాట రానివారు, మూగవారు,నత్తి ఉన్నటువంటి వారు ఈ ముకేశ్వర స్వామి వారిని దర్శించుకుని పూజ చేసుకుంటే వారికి మాట వస్తుందని శ్రీకాళహస్తి మహత్యంలో చెప్పబడిందన్నారు. భీముడు అనే శివ భక్తుడు పుణ్యక్షేత్రాలు తిరుగుతూ వృద్ధాశ్రమం అనే చోట నదశర్మ అనే భక్తుడితో పరిచయం ఏర్పరచుకొని ఆ శివ భక్తుడు వద్ద నుండి గ్రంథాలను తీసుకెళ్లాలని దురుద్దేశంతో భీముడు ఉంటాడన్నారు. నర శర్మ శివాలయాలు విహారయాత్రకు వెళ్తున్నాను నా ఇంటిని చూస్తూ ఉండమని భీముడికి చెప్పారన్నారు. తిరిగి ఇంటికి వచ్చిన నదశర్మకు గ్రంధాలు కనబడు అప్పుడు భీముని అడుగుతే నాకు తెలియదు అని చెప్తాడు. దీంతో ఆగ్రహించిన నర శర్మ ఆ శివుని వేడుకుంటూ నా గ్రంథాలు ఎవరైతే తీశారు వారు మూగవారు అయిపోవాలని చెప్పించారు. దీంతో భీముడు మూగవాడు అయిపోతారు, తమ తప్పు తెలుసుకుని గ్రంథాలను తిరిగిస్తూ నా తప్పును మన్నించమని నదశర్మను వేడుకుంటాడు. నువ్వు నాకు మిత్ర ద్రోహం చేశావు నువ్వు ఎక్కడి నుంచి వెళ్ళిపో అని పంపించేయడంతో ఆ యొక్క మూకుడు దేశమంతా తిరిగి తిరిగి శ్రీశైలం మహా క్షేత్రంలో తపస్సు చేస్తున్నటువంటి రోమన్ మహర్షిని కలుసుకుంటాడు. ఆయన త్రికాలజ్ఞాని అపారమైన శివ భక్తుడు శ్రీకాళహస్తీశ్వరుని కంచు గడపల కింద ఆయన శివైక్యం చెంది ఉన్నారు. ఆయన శివుని వేడుకుంటూ స్వామి నీ భక్తులు పాద దూళి నా శిరస్సు పైన పడితే నా జన్మ చరితార్థం అవుతుందని నాకు వరాన్ని ప్రసాదించమని ఆ శివుని వేడుకున్నారు. అందుబాయినా శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం కంచు గడపల కింద ఆయన సమాధి దాటుకుని వెళ్లి భక్తులు శ్రీకాళహస్తి తీసుకున్న





దర్శించుకుంటారు. అలాంటి దివ్య దృష్టి కలిగిన రోమన్ మహర్షి మూకుడు చేసిన తప్పును దివ్యదృష్టితో తెలుసుకుని దక్షిణ కైలాస క్షేత్రంలో ఓ శివలింగాన్ని ప్రతిష్టించి పూజ చేస్తే నీకు మాటలు వస్తాయని చెప్పాడు. దీంతో మూకుడు తొమ్మిది మాసాలు శివలింగాన్ని ప్రతిష్టించి పూజలు చేస్తాడు.

దీంతో భాద్రపద మాసము స్వాతి నక్షత్రము తృతీయ తిథి రోజు జ్ఞాన ప్రసన్నాంకాదేవి అమ్మవారు ప్రత్యక్షమై మూకుడుకి వరాన్ని ప్రసాదించింది. ఎవరైతే మూగ తీర్థంలో స్నానం చేస్తారో వారికి మాటలు వస్తాయి అని, అక్కడ స్నానం చేసి దశ పంచాయతీ మంత్రం ఎవరైతే పఠిస్తారో వారికి స్వామి అనుగ్రహం ఉంటుందని అమ్మవారు మూకుడుకి చెప్పినట్లు స్వామి తెలిపారు. అందుకే ఆయన్ను మూగవారికి మాట ఇచ్చే ముఖేశ్వర స్వామిగా పిలుచుకుంటున్నారని ఆయన తెలిపారు.

భక్తురాలు మల్లీశ్వరి, మాధవి, మాట్లాడుతూ స్వామి వారు చాలా మహిమల దేవుడని ఆయన కోరిన కోరికలు తీరుస్తూ ఆయన నమ్మి వచ్చిన ప్రతి ఒక్కరికి అనుగ్రహాన్ని ప్రసాదిస్తారని వారు తెలిపారు.

## పార్టీపర రిజర్వేషన్లు వద్దు - చట్టబద్ధ రిజర్వేషన్లకే మద్దతు

- బీసీలకు అన్ని రంగాల్లో వాటా - కోటా కేటాయించాలి
- బీసీ సాధికారత సంఘం ఉమ్మడి జిల్లాధ్యక్షులు : పొలాస నరేందర్



వేములవాడ (ప్రశ్న న్యూస్) వేములవాడ రెండవ బైపాస్ రోడ్డులో గల బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో బుధవారం ఉదయం బీసీ ప్రధాన నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో పాత బీసీ రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించకూడదని, కోర్టుల ఆదేశాలపై ఆధారపడకుండా, కోర్టులతో న్యాయపోరాటం చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించాకే ఎన్నికలు జరపాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పార్టీ పర రిజర్వేషన్ల ఆలోచన పూర్తిగా తప్పని, బీసీల హక్కులను కోత పెట్టే ప్రయత్నాలు సహించబోమని హెచ్చరించారు. రాష్ట్ర క్యాబినెట్, నామినేటెడ్ పదవులు,విద్య,ఉపాధి, ఉద్యోగాలు,ప్రమోషన్లు,బడ్జెట్ సహా అన్ని రంగాల్లో బీసీలకు సరైన వాటా – కోటా కేటాయించాలని డిమాండ్ చేశారు.బీసీ రిజర్వేషన్ల సాధన కోసం రాష్ట్ర బీసీ జేఏసీ ప్రకటించిన ఉద్యమ కార్యాచరణను గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయివరకు విజయవంతం చేయాలని ఆయన బీసీ సంఘాలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పిన్నింటి హన్మాండ్లు,ఉయ్యాల భూమయ్య గౌడ్,బిల్ల కృష్ణ, బుర్ర శేష గౌడ్, కె. కృష్ణ,రవి కుమార్, వి.దేవయ్య, కైరి మల్లేశం తదితర నేతలు పాల్గొన్నారు.

## శత వసంతాల వేడుకలు జయప్రదం చేద్దాం..

- సీపీఐ యువనేత మద్దోజు శ్రావణ్ కుమార్ పిలుపు



తల్లాడ, నవంబర్ 5 (ప్రశ్నన్యూస్) : స్థానిక మండల కేంద్రం లో సీపీఐ మండల సమితి సమావేశం మండల కార్యదర్శి ఓర్సు రమేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ జిల్లా సమితి సభ్యులు మద్దోజు శ్రావణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో సుదీర్ఘకాలం ప్రజల పక్షాన సమరశీల పోరాటం చేసిన చరిత్ర కలిగిన పేదల పార్టీ సిపిఐ శతవసంతాల వేడుక ఖమ్మంలో డిసెంబర్ 26న నిర్వహించ బోయే కార్యక్రమానికి తల్లాడ మండల వ్యాప్తంగా ప్రతి కార్యకర్త కంకణ బద్ధులై ముందుకు సాగాలని లక్షలాది మందితో జరగబోయే ఆ సభ ఖమ్మం జిల్లా మొత్తం ఎర్రమయమయే కార్యక్రమంలో భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనాలని ఈ సందర్భంలోనే అమరవీరుల త్యాగాలను మరొక్కసారి గుర్తు చేసుకోవాలని వారి స్ఫూర్తితో నే వంద సంవత్సరాలు పూర్తి చేసుకునే పరిస్థితి వచ్చిందని వారి యొక్క త్యాగాలను స్మృశించుకుంటూ ముందుకు సాగాలని వాడవాడలా 100 సంవత్సరాలలో ఎర్రజెండా చేసినటువంటి పోరాటాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేస్తూ ముందుకు సాగాలని తల్లాడ వ్యాప్తంగా ఉన్నటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ సానుభూతిపరులు కార్యకర్తలు అన్ని రకాలుగా పార్టీకి సహకారాన్ని అందించి డిసెంబర్ లో జరగబోయే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి విధంగా ప్రయత్నాలు జరగాలని కార్మిక కర్షక వర్గాల నుండి పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా ఈ సభ విజయవంతం కోసం పాటుపడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకులు నల్లమోతు నరసింహారావు, సీనియర్ సిపిఐ నాయకులు తమ్మర వెంకటేశ్వర్లు, స్వర్ణ ,రాయప్ప, నాగమణి, అరవింద్, పాషా ,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో వెలసిన శ్రీచక్రేశ్వర స్వామి దేవాలయం



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తి పట్టణం లో శ్రీ చక్రేశ్వర స్వామి వందేళ్ళ చరిత్ర కలిగిన దేవాలయం. ఆలయ పూజారి గోపి మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి అనుబంధం దేవాలయం శ్రీ చక్రేశ్వర స్వామి సుమారు వందేళ్ల క్రితం గర్భగుడిలోని ఒక పెద్ద పుట్ట ఉండేది. ఆ పుట్టలో పాము కూడా ఉండేదని, పక్కనే శివలింగం ఉండేదని పెద్దవారు చెబుతుండేవారిని ఆయన తెలిపారు. కాలక్రమమైన స్వామి వారి గర్భగుడి జీర్ణోద్ధరణ పనులలో భాగంగా అక్కడ ఉన్న పుట్టను తీసివేసి స్వామివారి శివలింగాన్ని ప్రతిష్టించినట్లు ఆయన తెలిపారు. ఇక్కడ స్వామివారికి ఈశాన్య భాగంలో పెద్ద రావిచెట్టు సుమారు 60 సంవత్సరాలు పైబడిందని ఆ రావి చెట్టు వద్ద నాగ శిలలను ఏర్పాటు చేసి, నాగాలమ్మకు పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి సోమవారము స్వామివారికి ప్రత్యేక అలంకరణ లు హారతులు సమర్పించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రత్యేకమైన పర్వదినాలు కార్తీక మాసం లో స్వామివారికి ఈ సంవత్సరం మొదటి సోమవారం దక్షిణామూర్తి గారు, రెండవ సోమవారం నాగశిల సాలగ్రామ శివలింగంగాను, కార్తీక పౌర్ణమి సందర్భంగా తిరువన్నామలై లో వెలసిన అరుణాచలేశ్వర స్వామి రూపంలో ఆయన భక్తులకు దర్శనం ఇచ్చారు. రాబోయే మూడో సోమవారం పంచముఖ శివలింగం గాను భక్తులకు దర్శనం శ్రీ చక్రేశ్వర స్వామి దర్శనం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. వారిని దర్శించుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయి అని ఆయన తెలియజేశారు. భక్తురాలు లత మాట్లాడుతూ మేము గత 30 సంవత్సరాలుగా శ్రీ చక్రేశ్వర స్వామి వారిని దర్శించుకుంటున్నాము. ఆయన చాలా శక్తివంతమైన మహిమ కలిగిన దేవుడని ఆయన దర్శన భాగ్యంతో మేము మా కుటుంబ సభ్యులు చాలా సంతోషంగా ఉన్నట్లు ఆమె తెలిపారు. భక్తుడు మధు మాట్లాడుతూ మేము గత 25 సంవత్సరాలుగా స్వామివారిని పూజిస్తున్నాము. ఈరోజు కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామివారికి విశేష అలంకరణలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. మేము ఈ నెల అంతా ఉపవాసం ఉండి భక్తిశ్రద్ధలతో నిత్యం దీపారాధన చేసుకుంటూ స్వామివారి కృప కటాక్షాలు పొందుతున్నట్లు ఆయన తెలిపారు. స్వామివారిని దర్శించుకుంటానే ఎక్కడలేని అనుభూతి సంతోషం కలుగుతుందన్నారు.

## డేంజర్ జోన్ గా మారిన కొత్తబస్టాండ్ నడిరోడ్డు పెట్రోల్ బంకు ప్రజల ప్రాణాలకు ప్రమాదం

- నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ భద్రతా నిబంధనలు కు విరుద్ధంగా
- పెట్రోల్ బంకులు రోడ్డుకు అడ్డంగా
- ట్రాఫిక్‌కు అంతరాయంగా ఉండరాదు
- నివాస ప్రాంతాలకు,సున్నితమైన ప్రదేశాలకు నిర్దిష్ట దూరంలో ఉండాలి
- పెట్రోల్ బంకులు అత్యంత సురక్షితమైన ప్రదేశాలలో ఉండాలి



జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్)జగిత్యాల పట్టణ కొత్తబస్టాండ్ కూడలిలో నడి రోడ్డున గల సర్వే. న%శీ%.138 లో ఉన్న 20 గుంటల ప్రభుత్వ భూమి, రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులకు భిన్నంగా అక్రమంగా ఎన్నో ఏళ్లుగా కబ్జా చేయడమే కాకుండా పట్టణ అభివృద్ధికి ఆటంకంగా నిలిచి ఎన్నో ప్రమాదాలకు కారణం అయ్యిందని జిల్లా ప్రజలు, ప్రజా సంఘాలు, నాయకులు ఆరోపిస్తున్నారు. భద్రతా నిబంధనలకు విరుద్ధంగా పెట్రోల్ బంక్ నడి రోడ్డుపై ఉండకూడదు. పెట్రోల్ బంకులు రోడ్డు పక్కన నిర్దిష్ట దూరంలో మరియు భద్రతా నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని ఆరోపిస్తున్నారు. ఇవి ట్రాఫిక్‌కు అడ్డుపడకుండా మరియు ప్రమాదాలను నివారించడానికి ఇలా చేస్తారని అంటున్నారు. నిబంధనలు: పెట్రోల్ బంకుల ఏర్పాటుకు సంబంధించి స్పష్టమైన నిబంధనలు ఉన్నాయి. ఇవి నివాస ప్రాంతాలకు మరియు ఇతర సున్నితమైన ప్రదేశాలకు ఒక నిర్దిష్ట దూరంలో ఉండాలి. భద్రత: పెట్రోల్ బంకులు అత్యంత సురక్షితమైన ప్రదేశాలలో ఉండాలి. ఇంధనం నింపే ప్రక్రియ సురక్షితంగా ఉండేలా చేయాలి. ట్రాఫిక్: పెట్రోల్ బంకులు రోడ్డుకు అడ్డంగా ఉండవు. రోడ్డుపై నిలిచిపోవడం ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తుంది. అందుకే అవి రోడ్డు పక్కన నిర్దిష్ట స్థలంలో ఏర్పాటు చేయబడతాయి. జగిత్యాల పట్టణ కొత్తబస్టాండ్ కూడలిలో నడి రోడ్డున గలపెట్రోల్ బంకుకు సంబంధించి నిత్యము అనేక వార్తా పత్రికల్లో, వార్తా ఛానల్లలో రావడం జరిగింది. దీనికి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ స్పందించి జగిత్యాల అదనపు కలెక్టర్ రాజాగౌడ్ నేతృత్వంలోని విచారణ కమిటీని వేశారు. నడి రోడ్డున గల పెట్రోల్ బంకు, మున్సిపల్ భూమి ఆక్రమణపై పూర్తి విచారణ జరిపి నివేదికను అందజేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) రాజాగౌడ్‌ను కమిటీ చైర్మన్‌గా, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, అర్బన్ తహసీల్దార్ రాంమోహన్, జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందనను సభ్యులుగా నియమించారు.

**భద్రతా ప్రమాణాలకు విరుద్ధం- ప్రజల ప్రాణాలకు ప్రమాదం..**

పెట్రోల్ బంకు వల్ల పట్టణ అభివృద్ధికి ఆటంకంగా నిలిచి ఎన్నో ప్రమాదాలకు కారణం అయిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుని, పెట్రోల్ బంకును అక్కడినుండి తక్షణమే నిర్మూలన చేసి ఆ ప్రభుత్వ భూమిని కాపాడి, ప్రజా సంక్షేమం కోసం ఉపయోగించాలని జగిత్యాల జిల్లా ప్రజలు, ప్రజా సంఘాలు, నాయకులు, ప్రభుత్వ ఆస్తిని కాపాడే హక్కు ప్రతీ ఒక్కరీ భాధ్యత అనే నినాదంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ను కోరడం జరిగింది.

## ప్రిన్సిపాల్ పై సస్పెన్షన్ వేటు వేయాలి

ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్



మంథని ( ప్రశ్న న్యూస్) తెలంగాణ సాంఘిక సంక్షేమ జమ్మికుంట బాలుర గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది. గురుకులంలో నెలకొన్న విద్యార్థుల సమస్యలను పరిశీలించడానికి వెళ్లిన తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు దార మధును ప్రిన్సిపాల్ గేటు వద్ద అడ్డుకుని, దురుసుగా ప్రవర్తించడాన్ని ఎంఆర్పిఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్ తీవ్రంగా ఖండించారు. ప్రిన్సిపాల్ విద్యార్థుల ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి రాకుండా కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని అంబాల రాజేందర్ ఆరోపించారు. దీనికి ఉదాహరణగా, అక్టోబర్ 29 న గురుకులం లోని ఓ విద్యార్థికి కరెంట్ షాక్ తగిలిన కీలక విషయాన్ని సైతం ప్రిన్సిపాల్ ఉన్నతాధికారులకు తెలియకుండా దాచిపెట్టారని ఆయన వెల్లడించారు. విద్యార్థుల చదువు, ఆరోగ్యం, భద్రతలను పర్యవేక్షించడానికి వచ్చే నాయకులను అడ్డుకోవడం అంటే, ఇది కేవలం మర్యాద లేని చర్య మాత్రమే కాదని, విద్యార్థుల సంక్షేమాన్ని అవమానించినట్లే అని అంబాల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టి జి పి ఏ రాష్ట్ర నాయకులు దార మధు గత పదేళ్లుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ గురుకులాల విద్యార్థుల కోసం నిస్వార్థంగా పని చేస్తున్నారని, అలాంటి మంచి నాయకుడిని అవమానించడం అంటే సామాజిక హితం కోరే వారిని అవమానించినట్లే' అని ఆయన స్పష్టం చేశారు. పరిస్థితి తీవ్రత దృష్ట్యా, సంబంధిత ఉన్నతాధికారులు, మంత్రి వెంటనే స్పందించి, ఆ ప్రిన్సిపాల్‌పై తక్షణమే చర్య తీసుకొని సస్పెండ్ చేయాలని అంబాల రాజేందర్ డిమాండ్ చేశారు.

## దేవతలగుట్ట ఆలయ కమాన్ పునఃప్రతిష్ట




బాలాపూర్(ప్రశ్న న్యూస్) బాలాపూర్ – ఆర్సీఐ మెయిన్ రోడ్డుకు అతి సమీపంలో ఉన్న దేవతలగుట్ట శ్రీ స్వయంభూ హనుమాన్ దేవస్థాన కమాన్ (ఆర్చి)ను బుదవారం నాడు ఉదయం పునః ప్రతిష్ఠ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారని ఆలయ ధర్మకర్త మందాడి శివారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయపురి కాలనీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్, అయోధ్యనగర్ కాలనీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, కేశవ్ కుమార్, రమేష్, మురళీ గౌడ్,కొండల్, చంద్రకాంత్,కిరణ్ కుమార్, రవితేజ, నాగరాజు, ఆలయ పూజారి విజయ్ దూబే కాలనీ సభ్యులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతు భక్తులందరు కలిసి దేవాలయ అభివృద్ధికి సహకరించి, ధర్మ పరిరక్షణలో భాగస్వాములు కోరారు.



# రామ్ చేస్తున్నది రిస్క్ కాదా?

వరుసగా మాస్ సినిమాలు చేసి కొంచెం మొహం మొత్తించేసిన యువ కథానాయకుడు రామ్.. ఇప్పుడు రూటు మార్చాడు. 'ఆంధ్రా కింగ్ తాలూకా' లాంటి వెరైటీ మూవీతో అతను ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఇది ఒక స్టార్ హీరోకు వీరాభిమాని అయిన కుర్రాడి కథ. 'బయోపిక్ ఆఫ్ ఎ ఫ్యాన్' అంటూ క్యాప్షన్ కూడా పెట్టారీ సినిమాకు. ఈ చిత్రంలో స్టార్ హీరోగా ఉపేంద్ర నటిస్తున్నాడు. కానీ కథంతా ఆ హీరో అభిమాని అయిన రామ్ చుట్టూ తిరుగుతుంది. 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' ఫేమ్ మహేష్ బాబు ఈ చిత్రాన్ని రూపొందించాడు. రామ్ సరసన భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఈ చిత్రాన్ని నవంబరు 28న రిలీజ్ చేయబోతున్న సంగతి తెలిసిందే. సాధారణంగా రిలీజ్‌కు ఒక రోజు ముందే యుఎస్‌లో ప్రిమియర్స్ పడతాయి. భారత కాలమానం ప్రకారం చూస్తే.. రిలీజ్ రోజుకు ముందు అర్ధరాత్రి ఈ షోలు మొదలవుతాయి. ఐతే 'ఆంధ్రా కింగ్ తాలూకా' టీం.. రెండు రోజుల ముందే యుఎస్ ప్రిమియర్స్ ప్లాన్ చేసుకుంది. అంటే ఇండియన్ టైం ప్రకారం బుధవారం అర్ధరాత్రి నుంచే షోలు మొదలైపోతాయి. తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ కంటే ఒక రోజు ముందే టాక్ బయటికి వచ్చేస్తుంది. ఇలా ముందే యుఎస్‌లో ప్రిమియర్స్ వేయడంలో రిస్క్ కూడా ఉంది. గతంలో 'వీర భోగ వసంత రాయలు' అనే సినిమాకు మూడు రోజుల ముందు ప్రిమియర్స్ వేశారు. దానికి బ్యాడ్ టాక్ వచ్చి సినిమాకు బాగా డ్యామేజ్ జరిగింది. తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్‌కు ముందే సినిమా డిజాస్టర్ అయిపోయింది. ఆ అనుభవం గురించి 'ఆంధ్రా కింగ్ తాలూకా' టీంకు తెలిసే ఉండొచ్చు. అయినా సినిమా మీద నమ్మకంతో ధైర్యం చేస్తోంది.

# శ్రీలీలను కాపాడాల్సింది ఆ శక్తే..



టాలీవుడ్లో చాలా తక్కువ టైంలో స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన అమ్మాయి.. శ్రీలీల. కర్ణాటకలో పెరగడం వల్ల పేరుకు ఆమె కన్నడ అమ్మాయి కానీ.. తన మూలాలు తెలుగువే. అందుకే తనను తెలుగు హీరోయిన్‌గానే చూస్తున్నారు తెలుగు ప్రేక్షకులు. శ్రీలీల తొలి చిత్రం పెళ్ళిసందడిలో తన అందం, అభినయం, నృత్య ప్రతిభ ప్రేక్షకులను ఆకట్టుకుని తనకు అవకాశాలు తెచ్చిపెట్టాయి. రెండో సినిమా ధమాకా బ్లాక్ బస్టర్ కావడంతో శ్రీలీల పెద్ద స్టార్ హీరోయిన్ అయిపోయింది. మహేష్ బాబు సహా చాలామంది స్టార్లతో సినిమాలు చేసింది. ఐతే ఛాన్సులకైతే లోటు లేదు కానీ.. శ్రీలీలకు విజయాలు మాత్రం దక్కట్లేదు. గత మూడేళ్లలో ఆమె అరడజనుకు పైగా ఫ్లాపులను ఖాతాలో వేసుకుంది. తాజాగా మాస్ జాతర రూపంలో ఆమెకు మరో డిజాస్టర్ ఎదురైంది. ఫ్లాపులకు హీరోయిన్లను బాధ్యులను చేయలేం కానీ.. ఈ సినిమాల్లో శ్రీలీల పాత్రలు రొటీన్ అయిపోతుండడం, తన పెర్ఫామెన్స్ విషయంలో నెగెటివ్ రిమార్క్స్ వస్తుండడమే ఆమెకు మైనస్ అవుతోంది. ఏదైనా సినిమాలో శ్రీలీల ఉందంటే తనది రొటీన్ గ్లామర్ రోల్ అయి ఉంటుంది.

డ్యాన్సులు తప్ప పెర్ఫామెన్స్ ఆశించలేం అనే అభిప్రాయం బలపడిపోతోంది. ఐతే ఈ అభిప్రాయాన్ని మార్చే సినిమా ఒకటి శ్రీలీల చేస్తోంది. అదే.. పరాశక్తి. గురు, ఆకాశం నీకు హద్దురా చిత్రాలతో గొప్ప దర్శకురాలిగా పేరు సంపాదించిన సుధ కొంగర ఈ చిత్రాన్ని రూపొందిస్తోంది. శివ కార్తికేయన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో అథర్వ మరో హీరో. ఈ సినిమా అనౌన్స్‌మెంట్ వీడియోతోనే అందరిలోనూ ఆసక్తి రేకెత్తించింది.

అందులో శ్రీలీల లుక్ భలేగా అనిపించింది. ఆ ప్రోమో చూస్తే ఇది బలమైన కంటెంట్ ఉన్న సినిమాలా కనిపించింది. శ్రీలీల కూడా పెర్ఫామెన్స్‌కు మంచి స్కోప్ ఉన్న పాత్రే చేస్తున్నట్లుంది అందులో.


## అప్పుడే ఓటీటీలోకి తెలుసు కదా..




సిద్ధు జొన్నలగడ్డ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ మూవీ 'తెలుసు కదా'. ఇందులో రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటించారు. వైవా హర్ష ప్రధాన పాత్రలో నటించి మెప్పించిన ఈ చిత్రానికి నీరజ కోన దర్శకత్వం వహించాడు. రిలీజ్‌కు ముందు ఈ మూవీ నుంచి వచ్చిన ప్రతీ అప్డేట్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. దీంతో.. సినిమాపై ఆడియన్స్‌లో మంచి బజ్ క్రియేట్ అయింది. ఇక భారీ అంచనాల మధ్య ఈ మూవీ అక్టోబర్ 17 గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ వచ్చి.. కేవలం మిక్సిడ్ టాక్‌కే పరిమితం అయింది. దీంతో ఈ సినిమాపై కావాలనే నెగిటివిటీ స్ప్రెడ్ చేశారంటూ చిత్ర బృందం కూడా మీడియా ముందు మాట్లాడిన విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే.. రిలీజైన 15 రోజులకే ఈ సినిమా ఓటీటీ రిలీజ్‌కు సంబంధించిన ఇంట్రెస్టింగ్ బజ్ నెట్టింట వైరల్ అవుతున్నది. ఈ మూవీ ఓటీటీ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ రూ. 22 కోట్లకు దక్కించుకోగా.. ఈనెల 13న నుంచి స్ట్రీమింగ్‌కు తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నట్లు టాక్. అయితే..

## రాజా సాబ్ రాకలో
# ఆలస్యం లేదు

ఇంకో రెండు నెలలు మాత్రమే ఉన్న నేపథ్యంలో ది రాజా సాబ్ చెప్పిన డేట్ కి వస్తుందా రాదానే ప్రచారం సోషల్ మీడియాలో గట్టిగా తిరిగింది. కొన్ని హ్యాండిల్స్ ఏకంగా వాయిదా ప్రచారం చేయడంతో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధికారిక ప్రకటన ఇచ్చింది. జనవరి 9 రాజా సాబ్ రాకలో ఎలాంటి మార్పు లేదని, సాంకేతికంగా అత్యున్నత ప్రమాణాలతో పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని, పుకార్లు ఏవీ నమ్మొద్దని ఒక సుదీర్ఘమైన నోట్ విడుదల చేసింది. త్వరలో స్పిరిట్ షూటింగ్ మొదలుకాబోతున్న నేపథ్యంలో రాజా సాబ్ కు సంబంధించి ప్రభాస్ పనులన్నీ ఈ నెలలోనే పూర్తి చేయాల్సి ఉంటుంది. అందుకే స్పీడ్ పెంచారు. మారుతీ దర్శకత్వంలో రూపొందిన ఈ హారర్ డ్రామాకు సంబంధించి ప్రధాన ఆర్టిస్టుల డబ్బింగ్ దాదాపుగా పూర్తయ్యిందని ఇన్ సైడ్ టాక్. ప్రభాస్ ఒకటే పెండింగ్ ఉందట. తమన్ అఖండ 2 వర్క్ పూర్తి కాగానే రాజా సాబ్ రీ రికార్డింగ్ మొదలుపపెట్టాలి. కంటెంట్ మాములుది కాదు కాబట్టి ఈసారి ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంటుంది. ఇంతకీ పాటలు ఎలా ఉంటాయనే సస్పెన్స్ ఇంకా తొలగిపోలేదు. మొదటి ఆడియో సింగల్ ఎప్పుడెప్పుడాని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. ఎప్పుడో రిలీజయ్యే పెద్ద అప్డేట్స్ వచ్చాయి కానీ రాజా సాబ్ వి లేట్ కావడం మీద అభిమానులు అసహనంగా ఉన్నారు. సంక్రాంతి పోటీ ఎంత ఉన్నప్పటికీ రాజా సాబ్ మీద నిర్మాతలకున్న ధీమా వేరే లెవెల్ లో ఉంది. మరో వెయ్యి కోట్ల గ్రాసర్



# ఇది పాన్ ఇండియా కంటెంట్..




నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ బ్యూటీ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ 'జటాధర'. వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని.. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పిస్తుండగా ఉమేష్ కుమార్ బన్సల్, శివిన్ నారంగ్, అరు?ణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింగ్‌హల్, నిఖిల్ నందా నిర్మించారు. నవంబర్ 7న హిందీ, తెలుగు భాషల్లో విడుదల కాబోతుండగా.. నిర్మాత ప్రేరణ అరోరా మీడియాతో ముచ్చటించి సినిమా విశేషాలు పంచుకున్నారు. 'తెలుగులో సినిమా చేయాలనేది ఎప్పటినుంచో నా కల. తెలుగు సినిమా, తెలుగు కల్చర్ అంటే చాలా ఇష్టం. నేను హిందీలో సినిమాలో చేస్తున్నప్పటికీ తెలుగు సినిమా అంటే నాకు చాలా ఇన్స్పిరేషన్. కమర్షియల్, మాస్, హ్యాపీ, ఫ్యామిలీ అన్ని ఎమోషన్స్‌తో తెలుగు చిత్రాలు అద్భుతంగా ఉంటాయి. గొప్ప సినిమాలని ఇండియన్ సినిమాకి తెలుగు సినిమా అందించింది. అలాగే జటాధర చాలా అద్భుతమైన సబ్జెక్టు. ఇందులో ఫ్యామిలీ, ఎమోషన్స్, సూపర్ నేచురల్, మైథలాజికల్ అన్ని ఎలిమెంట్స్ అద్భుతంగా బ్లెండ్ అయ్యాయి. ఇది పాన్ ఇండియా కంటెంట్. అందుకే హిందీలో కూడా ఈ సినిమాని చేయాలనుకున్నాం. అలా తెలుగు, హిందీలో రెండు భాషల్లోనూ ఈ సినిమాని చేయడం జరిగింది. సినిమా విజువల్‌గా గ్రేట్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. సీక్వెల్‌లా ఫ్రీక్వెలా అని చెప్పలేము గాని ఈ సినిమాకి కొనసాగింపుగా ఇంకో సినిమా అయితే ఉంటుంది' అంటూ చెప్పుకొచ్చారు నిర్మాత.

# ఏ ఒక్కరినీ నిరాశపరచదు..




వెర్సటైల్ హీరో ఆది సాయి కుమార్ నటిస్తున్న సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'శంబాల' ట్రైలర్ ఒక్కసారిగా అంచనాల్ని పెంచేసిన సంగతి తెలిసిందే. దీంతో తాజాగా మీడియా ముందుకు వచ్చారు టీమ్. ఈ సందర్భంగా హీరో ఆది మాట్లాడుతూ.. 'మా టీజర్‌ను రిలీజ్ చేసిన దుల్కర్, మాకు సపోర్ట్ చేసిన థమన్, నా స్నేహితుడు సందీప్ కిషన్, ట్రైలర్ రిలీజ్ చేసిన డార్లింగ్ ప్రభాస్‌కు థాంక్స్. మా ప్రమోషనల్ కంటెంట్‌కు అన్ని చోట్లా పాజిటివ్ రెస్పాన్స్ వస్తుండటం ఆనందంగా ఉంది. మేం సినిమా మీద బజ్‌ను క్రియేట్ చేసే క్రమంలోనే ట్రైలర్‌ను ఇంత త్వరగా రిలీజ్ చేశాం. ప్రభాస్ ఫ్యాన్స్, సినీ లవర్స్ అందరూ కూడా మా ట్రైలర్‌ను మెచ్చుకుంటున్నారు. హిందీ రిలీజ్ గురించి కూడా అందరూ అడుగుతున్నారు. మీడియా నుంచి కూడా మాకు మంచి సపోర్ట్ లభిస్తోంది. మా నిర్మాతలు ఎక్కడా కూడా కాంప్రమైజ్ కాకుండా ఈ మూవీని నిర్మించారు. ఈ చిత్రంతో వారికి మంచి లాభాలు రావాలని కోరుకుంటున్నాను. డిసెంబర్ 25న మా చిత్రాన్ని రిలీజ్ చేయబోతోన్నాం. కచ్చితంగా ఏ ఒక్కరినీ నిరాశపర్చదు. అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. కంటెంట్ బాగుంటేనే జనాలు థియేటర్‌లకు వస్తున్నారు. ఇలాంటి ఓ డిఫరెంట్ కంటెంట్ మూవీని మీడియా, ఆడియెన్స్ ఆదరిస్తారని, సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాను' అని అన్నారు.

# మరోసారి మెస్మరైజ్ చేస్తున్న రామ్ మిరియాల



'చిట్టి నీ నవ్వంటే లక్ష్మీ పటాసే', 'టిల్లు అన్న డీజే పెడితే..', 'ఛమ్కీల అంగీలేసి..', 'ఊరు పల్లెటూరు..'.. వంటి ఎన్నో సాంగ్స్‌తో మ్యూజిక్ లవర్స్‌కు ఫేవరేట్‌గా మారిపోయిన వెర్సటైల్ సింగర్ రామ్ మిరియాల..'సంతాన ప్రాప్తిరస్తు' సినిమా టైటిల్ సాంగ్ పాడారు. కాసర్ల శ్యామ్ లిరిక్స్ అందించిన ఈ పాటను సునీల్ కశ్యప్ కంపోజ్ చేశారు. 'సంతాన ప్రాప్తిరస్తు, శుభమస్తు, అవిఘ్నమస్తు... సంతాన ప్రాప్తిరస్తు ఆశీర్వదిస్తూ, ఆల్ ది బెస్టు, నెత్తిన జిలకర బెల్లం పెట్టు, మంగళసూత్రం మెళ్లోన కట్టు, లక్షలు వోసి దావత్ పెట్టు, కొత్తగ వేరే కాపురమెట్టు, నీదేమో నైట్ షిఫ్టు, నీ వైపుది మార్నింగ్ షిఫ్టు, వీకెండ్‌లో రొమాన్స్ కు ప్లానింగ్ చేసి లెక్కలుగట్టు...' అంటూ ప్రస్తుత కాలంలో యూత్ మ్యారీడ్ లైఫ్ స్టైల్‌ను చూపిస్తూ సాగుతున్న ఈ సాంగ్ ప్రజెంట్ ఆకట్టుకుంటుంది. కాగా.. విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటిస్తున్న "సంతాన ప్రాప్తిరస్తు" సినిమాను మధుర ఎంటర్‌టైన్మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్‌పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహించారు. పాజిటివ్ ఎక్స్‌పెక్టేషన్ మధ్య ఈ మూవీ ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతుండగా.. ప్రమోషన్స్‌లో జోరు పెంచారు చిత్ర బృందం.

# క్రైమ్ థ్రిల్లర్ సీక్వెల్ అప్‌డేట్



ఇండస్ట్రీకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే తన నటనతో ఆకట్టుకున్న వర్ష బొల్లమ్మ.. ప్రదాన పాత్రలో నటించిన వెబ్ సిరీస్ 'కానిస్టేబుల్ కనకం'. ప్రశాంత్ కుమార్ దిమ్మల దర్శకత్వం వహించిన ఈ క్రైం ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ఈ ఏడాది ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫాం ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ అవుతూ మంచి ఆదరణ దక్కించుకుంది. 1990ల కాలంలో శ్రీకాకుళంలోని రేపల్లెలో అడవి గుట్ట, మహిళల మిస్సింగ్ నేపథ్యంలో ట్విస్టులతో థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఆడియన్స్‌ను ఆకట్టుకున్న ఈ సీరిస్ లాస్ట్‌లో సస్పెన్స్‌గా ఆగిపోయింది. దీంతో ఈ సిరీస్‌కు సీక్వెల్ ఉండబోతున్నట్లు వార్తలు రాగా.. ఇప్పుడు దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చింది. దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇస్తూ.. 'నువ్వు చూస్తున్నావు.. మేము నిన్ను చూస్తున్నాం.. సిద్ధంగా ఉండండి కనకం వచ్చే నెలలో రెట్టింపు ఉత్సాహంతో తిరిగి రాబోతున్నది' అంటూ ప్రకటించారు. వచ్చే నెల నుంచి డబుల్ ఫైర్‌తో కానిస్టేబుల్ కనకం తిరిగి రాబోతుందని ట్వీట్ ద్వారా వెల్లడించగా.. ఫుల్ ఖుష్ అవుతున్నారు ఆడియన్స్. ఈ ప్రాజెక్టులో రాజీవ్ కనకాల, శ్రీనివాస్ అవసరాల, రమణ భార్గవ్, కంచరపాలెం కిశోర్, జ్వాల కోటి, రాకేందు మౌళి తదితరులు ప్రధాన పాత్రల్లో నటించారు. కోవెలమూడి సత్య సాయిబాబా, వేమూరి హేమంత్ కుమార్ నిర్మించారు.

## పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులను రిమాండ్ కు తరలింపు..!!




జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) నవంబర్ 04: మండలపరిధిలోని జూలూరుపాడు న్యూస్ కాలనీ యువకుడు, అన్నారప్పాడు గ్రామ యువతి ప్రేమ వివాహం చేసుకొని రక్షణ కలిపించాలని పోలీసులను ఆశ్రయించిన విషయం తెలుసుకొని గత నెల ఆక్టోబర్ 30 జూలూరుపాడు పోలీస్ స్టేషన్ పై దాడి కి ప్రయత్నించిన, అన్నారుపాడు గ్రామానికి చెందిన 14 మంది పై కేసు నమోదైన విషయం విధితమే, వారిలో నుండి బాణోత్ సురేష్, బాణోత్ రమేష్, లకావత్ రోజా, బాదావత్ జవహర్ లాల్, లను అదుపులోకి తీసుకుని మంగళవారం రిమాండ్ కు పంపడం జరిగిందని. మిగతా వారిని కూడా త్వరలోనే రిమాండ్కు పంపడం జరుగుతుందని. ఎవరైనా పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై బాదావత్ రవి తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## బూరుగుపల్లిలో డాక్టర్ చెన్నాడి అమిత్ కుమార్ పరామర్శ - ప్రగాఢ సంతాపం

**- బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు పెరుక మహేష్ కు పితృ వియోగం - డాక్టర్ చెన్నాడి ఓదార్పు**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, బూరుగుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పెరుక మహేష్ తండ్రి పెరుక లచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన నేపథ్యంలో,మంగళవారం వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,ప్రముఖ వైద్యులు డాక్టర్ చెన్నాడి అమిత్ కుమార్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లచ్చయ్య మరణం గ్రామ ప్రజలకు తీరని లోటని అన్నారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆత్మీయంగా ఓదార్చారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్‌తో పాటు కరుణాకర్,కమల్ గౌడ్, మల్లారపు చందు,కట్ట గోవర్ధన్, గురిజాల కోటి,మధు,సతీష్ తదితరులు ఉన్నారు.

## శ్రీరాములు మహారాజు కి వండర్ బుక్ ఆఫ్ ఇంటర్నేషనల్ రికార్డ్స్ అవార్డు



హైదరాబాద్(ప్రశ్న న్యూస్) శ్రీ కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజక బాలయోగి రాములు మహారాజు ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత ఘనంగా నిర్వహించిన 144 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా కుంభమేళా కార్యక్రమంలో భాగంగా ప్రయాగ్ రాజ్, త్రివేణి సంగమం వద్ద, సెక్టార్ నెంబర్ 5 రోడ్ నెంబర్ 15 వద్ద శ్రీ కేదారేశ్వర ఆశ్రమం తరపున కుంభమేళాలో మహా పుణ్య స్నానాలకు విచ్చేసే వివిధ రాష్ట్రాలు, వివిధ దేశాల నుంచి లక్షలాదిమంది భక్తులకు శ్రీకేదారేశ్వర ఆశ్రమం తరపున ఉచిత అల్పాహార సేవ ( ఇడ్లీ సాంబార్ చట్నీ ) జనవరి 6 నుండి ఫిబ్రవరి 14 వరకు 41 రోజుల పాటు ఉచితంగా అందజేయడం జరిగింది. అద్భుతమైన ఈ సేవలకు గాను వండర్ బుక్ ఆఫ్ ఇంటర్నేషనల్ సంస్థ వారు లండన్ కేంద్రంగా శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజక బాలయోగి శ్రీరాములు మహారాజు కి గోల్డ్ మెడల్, అవార్డును ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, తెలంగాణ కోఆర్డినేటర్ వాల్గొట్ రాజు కార్తీక పౌర్ణమి సందర్భంగా
శ్రీ కేదారేశ్వర ఆశ్రమంలో అందజేశారని శ్రీ కేదారేశ్వర ఆశ్రమ కమిటీ సభ్యులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వేలాదిగా లక్షలాదిగా తరలివచ్చిన సమస్త మానవాళికి ఉచిత అల్పాహార సేవ అందించడం ఎంతో గొప్ప విషయమని, ఎంతో సేవా దృక్పథంతో, ప్రేమ పూర్వకంగా ఎంతో రుచికరమైనటువంటి అల్పాహారాన్ని సమస్త భక్తుల సహాయ సహకారాలతో అందించి ఇంత గొప్ప ఆశ్రమాన్ని నిర్మించి అనేకమైన ఆధ్యాత్మిక సామాజిక సేవలు చేస్తున్న రాములు మహారాజు కి వండర్ బుక్ ఆఫ్ ఇంటర్నేషనల్ రికార్డ్స్ నేషనల్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు.

శ్రీ రాముల మహారాజు కి వండర్ బుక్ ఆఫ్ ఇంటర్నేషనల్ అవార్డు గోల్డ్ మెడల్ అందజేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని , ఇంత గొప్ప ఆధ్యాత్మిక, సామాజిక సేవలు నిస్వార్థంగా నిర్వహిస్తున్న రాములు మహా రాజు కి ఈ అవార్డులు అందజేయడం మా యొక్క పూర్వజన్మ సుకృతమని ఈ సందర్భంగా బింగి నరేందర్ గౌడ్, వాల్గొట్ రాజు ఆనందాన్ని వ్యక్తపరిచారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా రాములు మహారాజు అర్ధరాత్రి దీక్ష విరమించిన ఈ సందర్భంలో అవార్డును అందజేయడం జరిగిందని సాయి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణదాస్ మహారాజు, ఆశ్రమ కమిటీ సభ్యులు బంగారు సాయి రెడ్డి, సాంబయ్య వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి చెస్, రైఫిల్ షూటింగ్ పోటీలకు

# శ్రీ వెంకటేశ్వర విద్యార్థుల ఎంపిక







శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) క్రీడలలోనూ రాణిస్తున్న శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు మరోసారి తమ ప్రతిభతో మెరుపులు మెరిపించారు. ఈ నెల నవంబర్ 3న తిరుపతి, మదనపల్లి కేంద్రాలలో నిర్వహించిన జిల్లా స్థాయి చెస్ మరియు రైఫిల్ షూటింగ్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. చెస్ విభాగంలో పదవ తరగతి విద్యార్థి బి. అరుల్ మురుగన్, రైఫిల్ షూటింగ్ విభాగంలో తొమ్మిదవ తరగతి విద్యార్థులు సి. చందు సాయి, వి. లిషిత ప్రియ తాము ప్రదర్శించిన ప్రతిభతో అందరినీ ఆకట్టుకున్నారు. వారి విజయంపై పాఠశాల కరస్పాండెంట్ డి. స్ఫూర్తి, కోచ్ కుమార్ అభినందనలు తెలియజేస్తూ తమ పాఠశాల విద్యార్థులు క్రీడా రంగంలో చూపుతున్న ప్రతిభ పాఠశాలకు గర్వకారణం అన్నారు. ఈ విజయాన్ని మెట్టుగా తీసుకొని భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లోనూ పేరు ప్రఖ్యాతులు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల ప్రాంగణం అభినందనలతో మార్మోగింది.

# కార్తీక పౌర్ణమి..!!

**- శివనామ స్మరణతో మారుమోగిన ఆలయాలు..**






జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) నవంబర్ 05 : కార్తీకమాస సందర్భంగా మండలవ్యాప్తంగా పలు ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి. ఓం నమశ్శివాయ, హరోంహర, శంభోశంకర నామ స్మరణలతో ఆలయాలు మారు మోగాయి. తెల్లవారు జాము నుంచే మహిళలు పవిత్ర స్నానాలు ఆచరించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాలలో కార్తీక మాసం దీపాలను వెలిగించి భక్తిని చాటుకున్నారు.

**- శివనామ స్మరణతో మారుమోగిన శివ ఆలయాలు..!**

కార్తీకమాసం సందర్భంగా మండలవ్యాప్తంగా పలు ఆలయాలు ఓం నమశ్శివాయ, హరోంహర, శంభోశంకర నామ స్మరణలతో భక్తి శ్రద్ధలతో ఆలయాలు మారు మోగాయి. భక్తులు భక్తి శ్రద్ధలతో పాలగుట్టపై వేంచేసిన సంతాన వేణుగోపాల స్వామికి ప్రత్యేకంగా ట్రాక్టర్లు, ఎడ్లబండ్లు, మేళ తాళాలతో పెబ్బండ్లు ఊరేగింపుతో అంగరంగ వైభవంగా వేణుగోపాల స్వామివారికి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.



**- భక్తులతో పోటెత్తిన సంతాన వేణుగోపాలస్వామి..!!**

జూలూరుపాడు మండలపరిదిలోని కాకర్ల గ్రామంలోని సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానం బుధవారం భక్తులతో పోటెత్తింది. మండలవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించు కున్నారు. కార్తీక పౌర్ణమి, బుధవారం కలిసి రావడంతో పెద్ద ఎత్తున మహిళలు, రైతులు తరలివచ్చారు. ప్రత్యేకంగా భక్తులు స్వామివారికీ పెబ్బండ్ల ద్వారా భక్తులు స్వామికి పూజలు చేశారు. ఆలయ చైర్మన్ పర్యవేక్షణలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకున్నారు. ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సీఐ శ్రీలక్ష్మి, ఎస్సై బి. రవి ఆదేశానుసారం, సిబ్బంది ప్రత్యేక బందోబస్తు ఏర్పా టు చేశారు.

**- పాపకొల్లు ఉమా స్వామ లింగేశ్వరస్వామి ఆలయం. జనసంద్రం..!!**

కార్తీక పౌర్ణమి సందర్భంగా పాపకొల్లు గ్రామ ఉమా స్వామిలింగేశ్వర ఆలయం జన సంద్రమైంది. ఉమా లింగేశ్వరస్వామిని సాయంత్రం వివిధ గ్రామాల ప్రజలు తరలివచ్చి దర్శించుకుని ప్రత్యేక పూజలు కార్తీక దీపాలు వెలిగించి, అభిషే కాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధికారులు ప్రత్యేక పూజలు చేశారు.

వీరికి ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. స్వామి దర్శనానికి వచ్చిన భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్సై రవి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోళ్లు.

**మంథని ఏఎంసి, ఎక్లాస్ పూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

**మంథని ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న**



మంథని ( ప్రశ్న న్యూస్)రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోళ్లు చేపడుతామని మంథని ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న అన్నారు. బుధవారం మంథని ఏఎంసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఎక్లాస్ పూర్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న మాట్లాడుతూ రైతుల ఇబ్బందులు గ్రహించిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలోనే వ్యవసాయ మార్కెట్ యార్డును నిర్మించడం జరిగి%శీ%దని, దీనిని ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారం తో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ కొన్ని ప్రత్యేక పరిస్తితుల కారణంగా ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రారంభోత్సవానికి రాలేక పోయారని, వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు ఏఎంసి, ఎక్లాస్ పూర్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రార%శీ%భించుకోవడం జరిగిందని తెలిపారు. వర్షాలకు ధాన్యం తడిసినప్పటికి రైతులు ఏ మాత్రం అధైర్య పడవద్దని, ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని అన్నారు. హమాలి సమస్య అయినా, ఇతర సమస్య అయినా ఏ సమస్య వచ్చినా సింగిల్ విండో, ఏఎంసి పాలకవర్గం, సంఘ సిబ్బంది నిత్యం రైతులకు అందుబాటులో ఉండి పరిష్కరిస్తామని అన్నారు. ధాన్యం విక్రయించిన వెంటనే రైతులకు చెల్లింపులు జరుపుతామని తెలిపారు. ఎన్నికలకు ముందు మానిపేస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు మానిపేస్టో లో పెట్టిన మాదిరిగా కాంగ్రెస్ అధికారం లోకి రావడం తోనే సన్న వడ్ల కు క్వింటాల్ కు రూ.500 బోనస్ చెల్లింపు జరిగిందని తెలిపారు. రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర తో పాటు సన్న వడ్లు క్వింటాల్ కు రూ.500 బోనస్ పొందాలని కోరారు. రైతులు సుభిక్షంగా ఉండాలని తపన పడే నాయకుడు మన శ్రీధర్ బాబు అని అన్నారు.

ఈ కార్యక్రమం లో సహకార సంఘం ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాబు, పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీష్ కుమార్, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మి-మొండయ్య, దేవల్ల విజయ్ కుమార్, ఏఎంసి ఉపాధ్యక్షుడు ముస్కుల ప్రశాంత్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు అంకుస్, ఓదెలు, ఊదరి శంకర్, జగన్ మోహన్ రావు, మంథని రాజు, నర్సింగరావు, గడ్డం పోచం, రావికంటి వెంకటేష్, టీజీఈఆర్సి సలహాదారు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎలక్షన్ కో ఆర్డినేషన్ సభ్యుడు శశిభూషణ్ కాచే, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, నాయకులు పేరవేన లింగయ్య, బూడిద శంకర్, ఆకుల కిరణ్, పెంటరి రాజు, సాదుల శ్రీకాంత్, ఎరుకల ప్రవీణ్, అరెల్లి కిరణ్ గౌడ్, మంథని శ్రీనివాస్, పర్వవేన మోహన్, ఆర్ల నాగరాజు, అక్కపాక సది, అయిలి శ్రీనివాస్, చొప్పకట్ల హనుమంతు, రాం రాజశేఖర్, సేమంతుల ఓదెలు, దొరగోర్ల శ్రీనివాస్, పెండ్లి ప్రభాకర్ రెడ్డి, పుల్లె రవి, కొండ మహేందర్, బొడ్డు శ్రీనివాస్, పేరవేన రాజేష్, అర్ధం సదానందం, నాంపల్లి సతీష్, రాదారపు నితీష్, శైలెందర్, రంజిత్, ఇందారపు సది, మార్కెట్ కమిటి సెక్రటరీ సతీష్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, పెద్ద సంఖ్య లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ బొజ్జల బృందం

శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) పట్టణములోనిబాధితుల ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధిని బుధవారం బొజ్జల బృందమ్మ అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో కొంతమందికి ఆరోగ్యం క్షీణించిందని వారికి సహాయం చేయవలసినదిగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి సీఎంఆర్ఎఫ్ విడుదల చేశారు.ఆ సహాయ నిధిని వారి ఇంటి వద్దకే వెళ్లి అందించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.రాష్ట్రంలో ఎన్నో ఇబ్బందులు ఉన్న ముఖ్యమంత్రి పేదవారికి ఈ రూపంలో సహాయం చేయడం చాలా సంతోషకరమని తెలిపారు.



# ఉప్పల్ భగాయత్‌లో ఆగని అక్రమ షెడ్ల నిర్మాణం

- ఉప్పల్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు కాసులపంట
- సంవత్సరాలుగా ఫిర్యాదు చేసిన పట్టించుకోని డిసి, ఏసిపి
- డిప్యూటీ కమిషనర్, ఏసిపి కనుసైగల్లోనే అక్రమ నిర్మాణాల జోరు
- అధికారుల లంచాల దాహానికి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
- అనుమతులు ఉండవు, టాక్స్ లు ఉండవు, అంత అధికారుల జేబుల్లోకేనా.?

ఓహైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఉప్పల్ సర్కిల్ పరిధిలోని భగత్ లేఔట్ లో అక్రమ షెడ్ల నిర్మాణాలు ఆగడం లేదు. టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతికి అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి. అధికారుల మాటల్లో ఉన్నంత నీతి చేతలలో కనిపించక పోవడానికి పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది రాజకీయ నాయకుల కనుసైగల్లో ఇక్కడ అక్రమ నిర్మాణాలు ఆగడం లేదు. గతంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి భగాయతులో అక్రమ నిర్మాణాలు చేయకూడదని సభాముఖంగా టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేసిన లెక్కచేయకుండా యదేచ్ఛగా నిర్మాణాలు చేయడం చూస్తుంటే అధికారుల అవినీతి ఎంత తీవ్రస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. భగయత్ లో నిర్మాణాలు పలువురికి కాసులు కురిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. చర్యలు చేట్టాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు, అడ్డుకోవాల్సిన ప్రజాప్రతినిధులు అసలు పట్టించుకోవడం లేదు. ఈ లే అవుట్‌లో అక్రమంగా నూటయాబైకి పైగా భారీగా వ్యాపార సముదాయాలకు కావాల్సిన షెడ్డు నిర్మాణాలు వెలిశాయి. ఉప్పల్ సర్కిల్ అధికారులు అక్రమ నిర్మాణాలను అడ్డుకోకపోవడంతో అక్రమ షెడ్లు ఏర్పాటు చేసి వాటిలో వ్యాపార కేంద్రాలు వెలిశాయి. వ్యాపార కేంద్రాలకు ట్యాక్స్‌ను విధించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం, అక్రమ నిర్మాణాలపై రెట్టింపు పన్నులు విధించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి అధికారులే గండి కొట్టడం పై విజిలెన్స్ విచారణ చేయించాలని సానికులు డిమాండ్ చేస్తున్నారు.

### అక్రమ షెడ్ల నిర్మాణాలు..

ఉప్పల్ ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఉప్పల్ భగాయత్ ప్రాంతంలో అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతున్నది. మూసీకి ఆనుకొని ఉన్న భగాయత్ లేఅవుట్‌లోని ప్రాంతంలో కమర్షియల్ నిర్మాణాలకు అనుమతులు లేవు. అయితే నిబంధనలకు విరుద్ధంగా వేల సంఖ్యలో అక్రమ వ్యాపార కేంద్రాలు వెలిశాయి. అయినప్పటికీ ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకపోవడంతో మరిన్ని నిర్మాణాలు వెలుస్తున్నాయి. వీటిలో ప్రధానంగా భూ యాజమానుల వద్ద భూమిని తీసుకొని, వ్యాపారులు అక్రమంగా షెడ్ల నిర్మాణాలు చేపట్టి, వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. చిన్న స్థలాల నుండి షెడ్డ నిర్మాణాలు జరుగుతున్నాయి. ప్రధాన రహదారిలో ఇప్పటికే బహుళ నిర్మాణాలు చేపట్టారు. దర్జాగా పెద్ద బోర్డులతో వ్యాపార కేంద్రాలు దర్శనమిస్తున్నాయి.



### అనుమతులు ఉండవు, టాక్స్ కట్టరు..

ఉప్పల్ భగాయత్ ప్రాంతాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేసి, భూ యజమానులకు కేటాయించింది. హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ లేఅవుట్‌లో విశాలమైన రోడ్లు ఏర్పాటు చేశారు. అయితే లేఅవుట్‌లో అక్రమంగా భారీగా షెడ్లు నిర్మించడంతో భగాయత్ లేఅవుట్ రూపురేఖలు మారిపోయాయి. అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేపట్టకుండా, అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో భారీ భవనాలు వెలిశాయి. వీటికితోడు భారీ షెడ్డు నిర్మాణాలతో అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోసినట్లైంది. అయితే నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు చేపట్టడం, అక్రమ నిర్మాణదారులకు డబుల్ ట్యాక్స్ వేయాల్సిన అధికారులు, అసలు ట్యాక్స్ విధించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని, రాజకీయ నాయకుల పేరు చెపుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### విజిలెన్స్ అధికారుల నిర్లక్ష్యం..

అక్రమ నిర్మాణాలు, ట్యాక్స్ విధింపుల నిర్లక్ష్యంపై కమిషనర్ ఆర్ వి కర్ణన్ విజిలెన్స్ విచారణ చేపడితేనే విషయం వెలుగులోకి వస్తుందని స్థానికులు పేర్కొంటున్నారు. రాజకీయ నాయకుల పేరు చెప్పి కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా అక్రమ షెడ్లపై ఫిర్యాదులు వస్తున్న ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం, ఒక్కటి కూడా అక్రమ నిర్మాణం కూల్చివేయకపోవడం, నోటీసులతోనే సరిపెట్టడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే జోనల్ కమిషనర్ సైతం ఈ అక్రమ షెడ్లకు పరోక్షంగా మద్దతు ఇస్తున్నారా.? అంటూ ప్రతిపక్ష నాయకులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి కమిషనర్ స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# హైడ్రా పనులకు నీరా"జనం"

## - 'హైడ్రా'కు మద్దతుగా ర్యాలీలు

- కొండాపూర్, మణికొండ ప్రాంతాల్లో స్థానికుల కృతజ్ఞతా ర్యాలీలు
- కొండాపూర్‌లో రూ.30 కోట్ల విలువైన పార్కు స్థలం స్వాధీనం
- మణికొండలో రూ.1000 కోట్లకు పైగా విలువైన పార్కుల పరిరక్షణ
- 'హైడ్రా'కు మద్దతుగా మహిళలు, పిల్లల ప్రదర్శనలు





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ నగరంలో ప్రభుత్వ భూములను కబ్జాదారుల చెర నుంచి విడిపించేందుకు ఏర్పాటైన 'హైడ్రా' సంస్థకు ప్రజల నుంచి అపూర్వ మద్దతు లభిస్తోంది. వందల కోట్ల రూపాయల విలువైన పార్కులు, ప్రజా అవసరాల స్థలాలను కాపాడినందుకు కృతజ్ఞతగా కొండాపూర్, మణికొండ వాసులు ర్యాలీలు నిర్వహించి తమ అభినందనలు తెలిపారు. వివరాల్లోకి వెళితే, ఇటీవల కొండాపూర్‌లోని రాఘవేంద్ర కాలనీలో సుమారు రూ.30 కోట్ల విలువైన 2,000 గజాల పార్కు స్థలాన్ని 'హైడ్రా' అధికారులు కబ్జాదారుల నుంచి స్వాధీనం చేసుకున్నారు. దీనికి సమీపంలోనే ఉన్న ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ల కాలనీలో పాఠశాల వంటి ప్రజా అవసరాల కోసం కేటాయించిన 4,300 గజాల స్థలాన్ని కూడా కాపాడారు.

దీని విలువ రూ.86 కోట్లు ఉంటుందని అంచనా. దీంతో ఆనందం వ్యక్తం చేసిన స్థానిక మహిళలు, పిల్లలు ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించి 'హైడ్రా'కు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా, మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని సుమారు 15 కాలనీల ప్రజలు 'మర్రి చెట్టు' ప్రాంతంలో భారీ ర్యాలీ చేపట్టారు. "మణికొండ థాంక్స్ హైడ్రా" వంటి నినాదాలతో కూడిన ప్లకార్డులు ప్రదర్శించారు. తమ ప్రాంతంలో రూ.1,000 కోట్లకు పైగా విలువైన పార్కులు, ఖాళీ స్థలాలను 'హైడ్రా' కాపాడిందని, నగరాన్ని పచ్చగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తోందని వారు ప్రశంసించారు.

# రియల్ ఎస్టేట్ పేరుతో ప్రజలను మోసం

## వీఎస్ఎన్ భూమి ఇన్ ఫ్రా డెవలపర్స్ బాగోతం
## - చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి బాధితుడు రాజేశ్వర్ విజ్ఞప్తి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రియల్ ఎస్టేట్ వ్యాపారం ముసుగులో అమాయక ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నారంటూ "వీఎస్ఎన్ భూమి ఇన్ఫ్రా డెవలపర్స్" చైర్మన్ వొద్దిరాల శంకర్ బాబు పై నేరడ్ మెట్ కు చెందిన మున్సిపల్ ఉద్యోగి కోడిగంటి రాజేశ్వర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం కాచిగూడ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ "2019లో వీఎస్ఎన్ భూమి ఇన్ఫ్రా డెవలపర్స్" చైర్మన్ శంకర్ బాబు తన స్వంత వెంచర్ లో భువనగిరి వద్ద 130 గజాల ప్లాట్ ను 5 లక్షల రూపాయల కు విక్రయిస్తానని చెప్పి ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆ మొత్తాన్ని ఇన్ స్టాల్ మెంట్ల రూపంలో పూర్తిగా చెల్లించాను. కానీ ఆ తర్వాత ఆయన స్పందించకుండా మోసపూరితంగా వ్యవహరించారని రాజేశ్వర్ తెలిపారు.తదుపరి 2023లో ఆలేరు సమీపంలో పటేల్ గూడం గ్రామం ప్రాంతంలో 121 గజాల ప్లాట్ రిజిస్ట్రేషన్ చేశానని చెబుతూ ఒక రిజిస్ట్రేషన్ పత్రం ఇచ్చాడని తెలిపాడు, ఆ ప్లాట్ ఎక్కడుందో కూడా ఇప్పటి వరకు తెలుప లేదని రాజేశ్వర్ వివరించారు. గత సంవత్సరం డిసెంబరులో ఆలేరు పోలీసులను ఆశ్రయించినా స్పందించలేదని చెప్పాడు, అనంతరం నేరేడు మేట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసానని కేసు నమోదు చేసిన పోలీసులు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. వీఎస్ఎన్ భూమి ఇన్ఫ్రా డెవలపర్స్" చైర్మన్ శంకర్ బాబు పేదవారిని లక్ష్యంగా చేసుకొని నమ్మించి మోసం చేస్తున్నాడని ఆరోపించారు "తాను కష్టపడి తన ఇద్దరు పిల్లల భవిష్యత్తు కోసం ప్లాట్ కొన్నాను. కానీ ఇలా మోసపోతానని ఊహించలేదని అన్నారు. భువనగిరి వెంచర్ లో పట్టా చేస్తానని చెప్పి, మారుమూల ప్రాంతములో పట్టా చేసి మోసం చేసిన శంకర్ బాబుతాను చెల్లించిన 5 లక్షల రూపాయల తో పాటు వడ్డీతో సహా తిరిగి ఇవ్వాలని పత్రికల ద్వారా డిమాండ్ చేశారు.



రియల్ ఎస్టేట్ రంగంలో ఇలాంటి మోసాలు ఆపేందుకు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసారు. తనకు తగిన న్యాయం చేయాలని కోరారు.

# రాహుల్ గాంధీ ఓటు చోరీ విమర్శలు


## - కౌంటర్ ఇచ్చిన ఎన్నికల సంఘం




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఓట్ల చోరీ అంశంపై 'హైడ్రోజన్ బాంబు' పేరిట కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించగా, కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిస్పందించింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. 25 లక్షల ఓట్ల చోరీ జరిగిందని, బ్రెజిల్ మోడల్‌కు కూడా ఇక్కడ ఓటు ఉందని ఆరోపించారు. ఈ ఆరోపణలపై ఈసీ స్పందించింది. రాహుల్ గాంధీ ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను సమర్థిస్తున్నారా? వ్యతిరేకిస్తున్నారా? చెప్పాలని ఈసీ ప్రశ్నించింది. గత ఏడాది హర్యానాలో ఎన్నికలు జరిగాయని, వాటికి ముందు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎలాంటి అభ్యంతరాలు రాలేదని తెలిపింది. పోలింగ్ స్టేషన్‌లలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏజెంట్లు ఏం చేస్తున్నారని ప్రశ్నించింది.

# ప్రధాని మోదీని కలిసిన మహిళా క్రికెట్ జట్టు

## - భారత జట్టు అద్భుతమైన పునరాగమనం చేసిందని ప్రశంస



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) వన్డే ప్రపంచ కప్ గెలిచిన భారత మహిళా క్రికెట్ జట్టు సభ్యులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బుధవారం సాయంత్రం తన నివాసంలో ఆతిథ్యమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన జట్టు సభ్యులను అభినందించారు. వరుసగా మూడు ఓటముల తర్వాత భారత జట్టు అద్భుతమైన పునరాగమనం చేసిందని ఆయన కొనియాడారు. మహిళా జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌తో పాటు జట్టు సభ్యులు సాయంత్రం ప్రధాని నివాసానికి చేరుకున్నారు. ప్రపంచ కప్ విశేషాలను ప్రధానితో పంచుకున్నారు. ఈ సందర్భంగా 'నమో' అని సంతకం చేసిన టీమిండియా జెర్సీని ప్రధానికి మహిళా జట్టు బహూకరించింది. 2017 ప్రపంచ కప్ ఫైనల్‌లో భారత్ చివరి వరకు పోరాడి ఓడింది. నాడు రన్నరప్‌తో సరిపెట్టుకుంది. అప్పుడు మిథాలీ రాజ్ నేతృత్వంలోని భారత జట్టు ప్రధానిని కలిసింది. ఈ విషయాన్ని మోదీ గుర్తు చేసుకున్నారు. అనంతరం మోదీకి ప్రపంచ కప్‌ను అందించారు.

# బండి సంజయ్ గొప్ప మనసు

## - ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఫీజు చెల్లింపు



కరీంనగర్ (ప్రశ్న న్యూస్) కేంద్ర సహాయ మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ తన నియోజకవర్గంలోని పదో తరగతి విద్యార్థులకు ఒక శుభవార్తను అందించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల పదో తరగతి పరీక్ష ఫీజును తాను చెల్లిస్తానని ఆయన ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖ రాశారు. కరీంనగర్ నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో 12,292 మంది విద్యార్థులు పదో తరగతి చదువుతున్నారు. కరీంనగర్ జిల్లాలో 4,847, సిరిసిల్ల జిల్లాలో 4,059, సిద్దిపేట జిల్లాలో 1,118, జగిత్యాల జిల్లాలో 1,135, హన్మకొండ జిల్లాలో 1,133 మంది విద్యార్థులు ఉన్నారు. వీరి పరీక్ష ఫీజుల కోసం దాదాపు రూ. 15 లక్షలు ఖర్చవుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో ఎక్కువ మంది దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారే. చాలామంది విద్యార్థుల తల్లిదండ్రులు కూలి వంటి చిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లల ఫీజులు చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నారని తెలుసుకున్న బండి సంజయ్, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఫీజును తానే చెల్లించాలని నిర్ణయించుకున్నారు. ఈ మొత్తాన్ని తన వేతనం నుంచి చెల్లించాలని బండి సంజయ్ నిర్ణయించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588